ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల
ఏర్పాటు చేయడమే లక్ష్యం
వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు



16లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 53
సహర్
ఉ॥ 04 : 58




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 29, మార్చి 2023 16 పేజీలు


# కలెక్టర్‌నూ వదలని కంత్రీలు





- ఐఏఎస్ అధికారి సంతకాలతో అక్రమాలు
- అనురాగ్‌జయంతి పేర నకిలీ కన్వర్షన్‌లు
- కుప్పలు తెప్పలుగా ఫోర్జరీ డాక్యుమెంట్లు
- ప్రభుత్వానికి మాయని మచ్చగా రూరల్ అక్రమాలు
- పాపంలో పాలు పంచుకున్న ప్రముఖ రియల్టర్‌లు
- తెర వెనుక చక్రం తిప్పిన ఇంటి దొంగలు

ప్రభాతవార్త ప్రతినిధి - ఖమ్మం


ఖమ్మం రూరల్ మండలం వేదికగా ఫోర్జరీ సంతకాల కేసు కీలక మలుపులు తిరుగుతోంది. ముక్కుసూటి అధికారిగా పేరున్న అప్పటి సబ్ కలెక్టర్ సంతకాలను కూడా చీటర్లు ఫోర్జరీ చేయడం సంచలనం రేపుతోంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి పేర ఆరంభమైన ఈ ఫోర్జరీలు ఐఏఎస్ అధికారి సంతకాల వరకూ వెళ్ళడం కొందరు రియల్టర్ల బరితెగింపుకు అద్దం పడుతోంది. అప్పటి ఆర్డీవోగా పనిచేసిన ఐఏఎస్ అధికారి అనురాగ్ జయంతి పేర ఛీటర్లు సృష్టించిన నకిలీ కన్వర్షన్‌లు కుప్పలు తెప్పలుగా ఉన్నట్లు తెలుస్తుండటం సర్కార్‌కు తలవంపులుగా మారుతోంది. సాక్షాత్తు ఐఏఎస్ అధికారి సంతకాల ఫోర్జరీకి బరితెగించడం.. వందల్లో నకిలీ కన్వర్షన్‌లు.. వేలల్లో ఫోర్జరీ లేఅవుట్‌లు వెలుగు చూస్తున్న ఈ కేసులో ఉన్నత స్థాయి విచారణ అనివార్యంగా మారింది.

2లో..

ఫిర్యాదులు వస్తే
**కేసులు నమోదు చేస్తాం**
ఫోర్జరీ కేసులో ఒకరి అరెస్ట్
మీడియాతో రూరల్ ఏసీపీ బస్వారెడ్డి



# జగదభిరాముడి పరిణయానికి సర్వం సిద్ధం



2లో..

- శ్రీరామ నవమికి రూ.కోటి ప్రకటించిన ప్రభుత్వం
- భక్తుల కోసం 2 లక్షల లడ్డూ ప్రసాదాలు సిద్ధం
- 26 సెక్టార్‌ల ద్వారా స్వామి వారి కళ్యాణం తిలకించనున్న భక్తులు
- భక్తులకు 3లక్షల మంచినీటి , లక్ష మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు
- 70 కేంద్రాల ద్వారా స్వామి వారి తలంబ్రాలు
- మూడెంచల భద్రత నడుమ శ్రీస్వామి వారి కళ్యాణ మహోత్సవం
- పరిశుభ్రత నడుమ మహోత్సవాన్ని నిర్వహించడానికి సహకరించండి

భద్రాచలం, ప్రభాతవార్త :

జగధభిరాముడికి పుష్కర పట్టాభిషేకం పావన గోదావరి పాదాలు కడగంగా కడగండ్లు తీర్చే దైవమై భద్రాచలంలో వెలసిన శ్రీరామచంద్రుడు హిందువుల ఇలవేల్పు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవంలో కళకళలాడే భద్రాద్రీషుడు ఈ సంవత్సరం పుష్కర పట్టాభిషేకంతో మరింత భక్తులను అనుగ్రహించనున్నాడు. పట్టాభిషేక వైభమునకు ముక్కోటి దేవతలను ఆహ్వానించి వారి సమక్షంలో పట్టాభిషేక కార్యక్రమం నిర్వహించడం అనేది ఆ పరందాముడికే చెందుతుంది. భద్రాచలంలో 60 సంవత్సరాలకు ఒక్కసారి మహాసామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించే సాంప్రదాయం అనాధిగా కొనసాగుతుంది.



# జెడ్పీ నిధుల కనికట్టు

వివరాలు 2లో..

- నిధుల్లేవు అంటూనే ఉన్న నిధులకు ఎసరు
- ప్రగతి నివేదికలకే పరిమితమైన ప్రజా ప్రతినిధులు
- సర్వసభ్య సమావేశం వైపు కన్నెత్తి చూడని ఎమ్మెల్యేలు, ఎంపీలు
- కొందరు సభ్యులకే అధిక ప్రాధాన్యత
- గతం కంటే భిన్నంగా ఆదరణ కోల్పోయిన జిల్లా పరిషత్ పనితీరు
- అభివృద్ధి పేరుతో పక్కదారి పడుతున్న ప్రజాధనం?
- ఉత్సవిగ్రహంలా మారిన సభ్యులు



# కలెక్టర్‌నూ వదలని కంత్రీలు

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం రూరల్ మండలంలో కొందరు ఛీటర్లు సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లుగా వ్యవహరిస్తున్నారు. యావత్ ప్రభుత్వ శాఖల అధికారుల సంతకాలను ఫోర్జరీ చేయడం ద్వారా నకిలీ ధృవపత్రాలు సృష్టిస్తూ సర్కారుకే సవాల్ విసురుతున్నారు. ఏదులాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు సంతకాల నుండి ఆరంభమైన ఈ అక్రమం కలెక్టర్ సంతకాలను ఫోర్జరీ చేసే స్థాయికి చేరడం అక్రమార్కుల బరితెగింపుకు అద్దం పడుతోంది. ఏదులాపురం వేదికగా జరిగిన ఫోర్జరీ సంతకాల కేసుపై ఇప్పటికే పోలీసుల విచారణ కొనసాగుతుండగా తాజాగా అప్పటి ఆర్డీవోగా పనిచేసిన ఐఎఎస్ అధికారి అనురాగ్ జయంతి సంతకాలతో ఫోర్జరీ పత్రాలు వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. నిన్నటి వరకూ ఇది ఏదూలాపురం గ్రామ పంచాయతీ వ్యవహారంగానే తీసుకున్న జిల్లా అధికార యంత్రాంగానికి ప్రస్తుతం వెలుగు చూస్తున్న నకిలీ కన్వర్షన్‌లు తీవ్ర ఇబ్బందిగా మారాయి. జిల్లాలో పనిచేసిన సమయంలో ముక్కు సూటి అధికారిగా పేరుగాంచిన సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి తొలుత కొంతకాలం ఖమ్మం ఆర్డీవోగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో అక్రమ వెంచర్‌లపై ఉక్కుపాదం మోపారు. ఈ నేపథ్యంలో కొందరు రియల్టర్‌లు దుస్సాహసంతోఈ ఫోర్జరీ డాక్యుమెంట్ల తయారికీ బరి తెగించారు. తొలుత గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు పేరుతో వేల కొద్దీ లే అవుట్‌లు సృష్టించిన ఈ ముఠా ఆ తర్వాత సాక్షాత్తు సబ్ కలెక్టర్ సంతకాలను సైతం ఫోర్జరీ చేయడం ద్వారా వందల సంఖ్యలో నకిలీ కన్వర్షన్‌లు సృష్టించారు. అయితే ఈ ఫోర్జరీ వ్యవహారం కలెక్టర్ స్థాయి అధికారి వరకూ వెళ్ళడం యావత్ సర్కార్‌కే మాయని మచ్చగా మారింది. ఎటువంటి చలానాలు లేకుండా ఏకంగా కలెక్టర్ సంతకాలతో ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేయడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు భారీ స్థాయిలో కన్నం వేసిన ఈ కేసులో ఉన్నత స్థాయి విచారణ అనివార్యంగా మారింది. ఈ భారీ అక్రమంలో ఓ రియల్టర్ పాత్ర ప్రధానంగా ఉండగా ఏదులాపురంకు చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి, నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి, చంద్రానగర్‌కు చెందిన ఓ ఫైరవీకారుడు పాత్రపై ఇప్పటికే ప్రాథమిక స్థాయిలో ఆధారాలు లభ్యమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ ఫోర్జరీ వ్యవహారంలో సదరు ప్రభుద్ధులు కలెక్టర్‌ను కూడా వదలకపోవడంతో ఈ వ్యవహారం కాస్తా సర్కార్ పెద్దల దృష్టికి వెళ్ళినట్లు తెలుస్తోంది. ఈ పాపంలో పాలుపంచుకున్న వారిలో కొందరు ప్రముఖులు, అధికారుల పాత్ర కూడా తేటతెల్లమవుతున్నప్పటికీ సంచలనాత్మకంగా మారిన ఈ కేసులో ఒత్తిడులు ఎదురయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో పోలీసులు దూకుడుగా వెళ్లే అవకాశాలు కనిపించడం లేదు. అయితే ఈ వ్యవహారంగా అప్పటి సబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి సంతకాలను కూడా ఈ ముఠా ఫోర్జరీ చేయడం, అదే సంతకాలతో కుప్పలు తెప్పలుగా కన్వర్షన్‌లు పుట్టుకొచ్చిన నేపథ్యంలో సదరు అధికారం ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా పరిగణించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే ఉన్నతస్థాయి విచారణ జరగనుండగా తెర వెనుక దాగిన బడా బాబుల అసలు బండారం బట్టబయలు కానుంది.

## ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేస్తాం

ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా ఆర్థిక అక్రమాలకు పాల్పడిన రియల్ వ్యాపారులపై విచారణ జరుపుతున్నామని ఏసీపీ బస్వారెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం గ్రామంలోని ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలంలో నకిలీ స్టాంప్స్ తయారు చేసి వాటి ద్వారా అధికారుల సంతకాల ఫోర్జరీలు చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో ఓ విలేకరి ఏదులాపురం గ్రామ పంచాయతీలో గతంలో విధులు నిర్వహించిన సెక్రటరీ సంతకాలను ఫోర్జరీ చేయగా దీనిపై కార్యదర్శి ఫిర్యాదు మేరకు విచారణ జరిపి చీటింగ్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ ఫోర్జరీలలో ఇంకా వేరే వ్యక్తుల ప్రమేయంపైకూడా విచారణ కొనసాగుగుందన్నారు. ప్రధానంగా ఖమ్మం రూరల్ మండలంలో భూములకు ధరలు పెరగడంతోనే పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు పేర్కొన్నారు. ప్లాట్ల కొనుగోలుదారులు మోసాల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. నకిలీతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పేరును బయటకు రానివ్వకుండా రహస్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజిరెడ్డి, ఎస్ఐ వెంకటకృష్ణ ఉన్నారు.



## జగదభిరాముడి పరిణయానికి సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

గత 1987 ప్రభవానామ సంవత్సరంలో శ్రీరామనవమి సందర్భంగా ఈ క్రతువును నిర్వహించారు. 60 సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఈ అద్భుత మహోత్సవాన్ని చూసేందుకు ఆ సంవత్సరం లక్షలాది మంది భక్తులు భద్రాద్రికి విచ్చేసి కన్నులారా తిలకించి పునీతులయ్యారు. అయితే ఒక్క మనిషి జీవితకాలంలో మహాపట్టాభిషేకాన్ని చూసే అవకాశమే ఉంది కాబట్టి మరిన్ని పర్యాయాలు ఇటువంటి మహోత్సవాన్ని భక్తులకు అందజేయాలనే ఉద్దేశ్యంతో 12 సంవత్సరాలకు ఒక్కసారి పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకాన్ని నిర్వహించాలని ఆలయ అర్చకులు, అదికారులు భావించారు. మొట్టమొదటి సారిగా 2011వ సంవత్సరంలో పుష్కర పట్టాభిషేకాన్ని ప్రారంభించారు. మరలా 12 సంవత్సరాల తరువాత ఈ నెల 31వ తేదీ శుక్రవారం అంతటి మహోత్సవ సామ్రాజ్య పట్టాభిషేకాన్ని నిర్వహించనున్నారు. ఇప్పటికే స్వామి వారికి పారాయణాలు జప హోమాలు నిర్వహిస్తున్నారు. కళ్యాణానికి ప్రభుత్వం రూ.కోటి ప్రకటించింది. శ్రీరామనవమి సందర్భంగా గురువారం స్వామి వారి కళ్యాణాన్ని కన్నులపండువగా నిర్వహించడానికి సకల ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రకటించారు. శ్రీరామనవమి మరుసటి రోజైన శుక్రవారం పుష్కర పట్టాభిషేకం అవసరమైన సమస్త నదీ జలాలు ఇప్పటికే సేకరించి ఉన్నారు. పట్టాభిషేకం సందర్భంగా ఈ సమస్త నదీ జలాలతో స్వామి వారిని అభిషేకిస్తారు. ఇంతటి మహోత్సవాన్ని కన్నులారా చూసి తరలించడానికి వేలాది మంది భక్తులు వస్తారని అదికారులు అంచనా వేస్తున్నారు. ఇంతటి మహోత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా నిర్వహించే భాగంలో ముందస్తుగా జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా క్షేత్ర పరిశీలన చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కళ్యాణ వేడుకలు వీక్షణకు 26 సెక్టార్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి సెక్టార్లు భక్తులకు సౌకర్యాలు కల్పనకు ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. ప్రతి సెక్టారులో భక్తులకు మజ్జిగ, మంచినీరు. బిస్కెట్ ప్యాకెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించడానికి వీలుగా ప్రతి సెక్టారులో ఎల్ఈడీ టీవీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఒక సెక్టారు నుండి మరొక సెక్టారుకు వెళ్ళకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సెక్టారు అధికారులను సూచించారు. కళ్యాణ వేడుకలు కమనీయంగా వీక్షించుటకు గాను ప్రత్యేక అధికారుల విధులు ఎంత ప్రత్యేకమైనవన్నది వివరించారు. మహోత్సవాలకు వచ్చే భక్తులు మన అధితులని, వాళ్ళకు ఎలాంటి అసౌకర్యం చూడాల్సిన బాధ్యత మనందరిపైందని చెప్పారు. అందరి సమిష్టి కృషితో వేడుకలకు విజయవంతం చేయాలని ఆయన సూచించారు. 19 కౌంటర్‌లలో 2 లక్షల లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. తలంబ్రాలకు ఎంతో ప్రత్యేకత ఉన్నందున ప్రతి భక్తులకు తలంబ్రాలు అందించేందుకు 70 కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెక్టారులో ఎలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక వాహనాలతో పాటు ఫైర్ ఎస్టింగ్విస్‌లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఏదేని అగ్నిప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించి సిబ్బంది, సెక్టార్ అధికారులకు అవగాహన కల్పించారు. ప్రతి సెంటర్‌లో నాలుగు ఫైర్ ఎస్టింగ్విషలను నలుమూలలా అందుబాటులో ఉంచాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలను అంబులెన్స్‌లకు కళ్యాణ మండపంలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన అత్యవసర వైద్య కేంద్రాన్ని పరిశీలించారు. అత్యవసర మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సీపీఆర్ సేవలు అందించుటకు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. భక్తులకు 3 లక్షల మంచినీటి ప్యాకెట్లు, లక్ష మజ్జిగ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్వామి వారు కళ్యాణ మండపానికి వచ్చే సమయంలో భక్తుల రద్దీ లేకుండా పటిష్ట భారికేడింగ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించాలని ఆయన సూచించారు. భక్తులు వ్యర్థాలను ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లో మాత్రమే వేయాలని తెలిపారు. స్వచ్ఛ శ్రీరామనవమి వేడుకలు నిర్వహణకు ప్రతి ఒక్కరు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, ఎస్పీ డాక్టర్ వినీత్, దేవస్థానం ఈవో రమాదేవి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# జెడ్పీ నిధుల "కనికట్టు"

**ఖమ్మం, మార్చి 28 ప్రభాతవార్త:**

జిల్లా పరిషత్ కేవలం సభల నిర్వాహణకే పరిమితమైంది. సభ్యులు కూడా ప్రగతి నివేదికలపైనే తమ గళాన్ని కొందరు అక్కడక్కడ వినిపిస్తున్నారు. నిధుల్లేని జిల్లా పరిషత్ ఉన్నా ఒకటే.. లేకపోయినా ఒకటే అనే భావనకు వచ్చేశారు. మండలంలో జెడ్పీటీసీలుగా గెలిచాం కాబట్టి ప్రజా ప్రతినిధిగా ప్రోటోకాల్ ప్రకారం కాస్త హడావిడి చేయక తప్పడం లేదు. ప్రభుత్వాల నుంచి జిల్లా పరిషత్‌కు ఆశాజనకంగా నిధులు రావడం లేదని, క్షేత్రస్థాయి నుంచే ప్రజా ప్రతినిధులు ఒక అవగాహనకు వచ్చేశారు. అందుకేనేమో బహుశా జెడ్పీ నిధులపై ప్రశ్నించే గొంతుకలు సభలో కరువైపోయాయి. మరి ఉన్న నిధులు సక్రమంగా మండలాల వారీగా అభివృద్ధి పనులు సజావుగా కేటాయించారా అంటే వాటి ఊసే తెలియని పరిస్థితుల్లో కొందరు సభ్యులు ఉన్నారు. సందట్లో సడేమియాలా అన్ని తానై జిల్లా పరిషత్‌కు బాస్‌గా వ్యవహరిస్తున్న అతగాడు మాత్రం తన ఆలోచన ధోరణి మరోలా ఉందని కొందరు సభ్యులు వాపోతున్నారు. ఉన్న నిధులకు ఎసరు పెట్టే పనిలో నిమగ్నమయ్యాడు.. ఆ ప్రజా ప్రతినిధి సాధారణ సర్వసభ్య సమావేశాలు నిజంగా సాధారణంగానే జరిపిస్తున్నారు. అలా చేయకపోతే డౌట్ మరోలా కనిపిస్తుంది. అందుకే పథకం ప్రకారం జిల్లా పరిషత్‌కు నిధులు రావడం లేదని, ఇక మీకు ఇచ్చేది ఎక్కడంటూ ఊరువాడా ఢంకా గత కొన్నేళ్ళుగా మోగిస్తునే ఉన్నారు. **– మండలంలో బోరు వేయలేని దుస్థితిలో జెడ్పీటీసీలు:**

మండలంలో ప్రధాన భూమిక పోషించే జెడ్పీటీసీలు కనీసం గ్రామాల్లో సింగిల్ బోర్ వేయలేని దయనీయ స్థితిలో ఉన్నారు. వారికి కేటాయించే నిధులు అంతగా లేకపోవడంతో వారు కూడా చేసేది లేక ప్రజల వద్ద చేతులెత్తేసే పరిస్థితిలోనే ఉన్నారు. మారుమూల ప్రాంతాలకు ఖచ్చితంగా రోడ్డు వేస్తానన్న భరోసా కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారుతున్నా జెడ్పీటీసీల తలరాతలు మాత్రం మారడం లేదు. కొందరు సభ్యులు మాత్రం పార్టీ పరంగానో లేక తన వాక్చాతుర్యంతోనో తనకు కలిసివచ్చే పరిస్థితుల్లోనో చేయి తిప్పుతూ కాలాన్ని నెట్టకొట్టుస్తున్న వారు కూడా లేకపోలేదు. జిల్లా పరిషత్ నుంచి అందాల్సిన జీతం సక్రమంగా రావు. వచ్చినా కూడా అవి ఏ మూలకు సరిపోవు.

**– జెడ్పీ వైపు కన్నెత్తి చూడని ఎమ్మెల్యేలు, ఎంపీలు:**

ఒకప్పుడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందంటే సభ్యులతో సమావేశ మందిరం కళకళలాడేది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు విధిగా సమావేశానికి హాజరయ్యేవారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ సభను ఒక వేదికగా వినియోగించుకునే వారు. తమ గళాన్ని ప్రజల పక్షాన వినిపించేవారు. కానీ నాటి పరిస్థితులు నేడు కరువయ్యాయి. జిల్లా పరిషత్‌లో నిధులు సక్రమంగా లేవని ప్రచారం జరగడంతో ఆ వైపు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదు. ఏదో ఒకరిద్దరు మాత్రం ఏదో ఒక సందర్భంలో అలా కనిపించి వెళ్ళిపోతున్నారు. జిల్లా పరిషత్ నిధులపై ప్రశ్నించే ప్రజా ప్రతినిధే కనిపించడం లేదు. ఇంతవరకు బాగానే ఉన్నా మరి మంజూరైన నిధులు ఏమవుతున్నాయి అనే అంశంపై ప్రశ్నిస్తే తమ పదవులకు ముప్పు వాటిల్లుతుందని కొందరు ప్రజా ప్రతినిధులు తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్నారు.

**– ఎజెండాలకే పరిమితం:**

వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై అధికారులు తమ నివేదికలను సమర్పించడం, వాటిని సభ్యుల ముందు చదివి వినిపించడం పరిపాటిగా మారింది. కానీ లోతైన అధ్యయనంతో సభ ముందుకు వచ్చి పలానా అంశంలో అవినీతి జరిగిందని ఒకరిద్దరు మినహా ఎవరూ కూడా నోరెత్తడం లేదు. ఇలా ఎవరైతే నోరెత్త గలిగినా, ప్రశ్నించ గలిగిన సభ్యులు ఉన్నారో వారిని ఒక జోన్‌గా పరిగణించి ఎవరికి వారిగా ఒకరికి తెలియకుండా మరొకరికి వారు అడిగిన పనులు చేసుకుంటూ పోతున్నారనే వాదన కూడా వ్యక్త మవుతున్నాయి. గతం కంటే లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్ర ప్రభుత్వం నిధులు అసెంబ్లీలో ప్రవేశ పెడుతున్న పరిస్థితులను చూస్తున్నాం. కానీ వేలకోట్ల బడ్జెట్ ఉన్న కాలంలోనే జిల్లా పరిషత్ పాలన మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉండేది. మరి ఇంతటి దయనీయ స్థితికి రావడానికి కారకులెవరో అందరికీ తెలిసినా కూడా సభ్యుల స్థితిగతులు మాత్రం నానాటికి అడుగంటి పోతున్నాయి.

**– నిధుల లోగుట్టు వెల్లడయ్యేది ఎప్పుడు:**

జిల్లా పరిషత్ వ్యవహారం ఇప్పుడే కాస్త వేడి పుట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొందరి సభ్యులకు నిధుల లోగుట్టు వ్యవహారంపై క్షేత్రస్థాయిలో వెలికితీసే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది. పాలకవర్గం కార్యాలయ ఖర్చులు, స్టేషనరీ, అక్కడ ఆ పనిచేశాం.. ఇక్కడ ఇవి కొనుగోలు చేశామంటూ అడ్డగోలుగా బిల్లులు మోపు చేశారు. లక్షలాది రూపాయలు అడ్డదారిలో దారి మళ్లినట్లు తెలుస్తోంది. కొన్ని అభివృద్ధి పనుల పేరుతో పెద్దఎత్తున ప్రపోజల్స్ అంచనాలకు మించి తయారు చేసి ఆ పనులు ప్రారంభం కాకమునుపే కొన్ని బిల్లులు కాజేసినట్లు ఆరోపణలు వస్తూ ఉండడం చర్చనీయాంశమవుతుంది. కమ్యూనిస్ట్ భావాజాలం కలిగిన రాజావారి కనుసన్నల్లో ఈ వ్యవహారం సాగినట్లు ఆరోపణలు వ్యక్తమౌతున్నాయి. దీనిపై కొందరు సభ్యులు తమ గళం ఏదో ఒక సమయంలో ఎత్తేందుకు సిద్ధమవుతుండడం గమనార్హం. మరి ఈ లోగుట్టులో ఉన్న కనికట్టు ఎప్పుడు బహిర్గతం అవుతుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# పెళ్ళి కూతురి అలంకరణలో సీతమ్మ అమ్మవారు





*తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త*

శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని పాత పినపాక గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం సీతమ్మ అమ్మవారిని పెళ్ళి కూతురిగా అలంకరించారు. అర్చక స్వాములు రాఘవేంద్రస్వామి, శ్రీకృష్ణ చరణ్‌లు తదితరులు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కళ్యాణ తలంబ్రాలు కలుపుట, విశేషమైన పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి కాలం కావడంతో చలువ పందిళ్ళను అందంగా ఏర్పాటు చేశారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని సీతమ్మ అమ్మవారిని పెళ్ళి కూతురిగా అలంకరించారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణి

*తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పరీక్షా సామాగ్రిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఎన్. దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల నేపథ్యంలో పెన్నులు, జామెంట్రి బాక్స్‌లు, పరీక్షా సామాగ్రి అందజేయటం అభినందనీయం అన్నారు. ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, ఎటువంటి భయాందోళనకు, ఒత్తిడికి గురికాకుండా, సమయపాలన పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలను



అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రమేష్, ట్రస్ట్ సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, గోండ్యాల మురళీకృష్ణ, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, పులి వెంకటేశ్వర్లు, ఎం.ఎం. రాజకుమారి, శారదాదేవి, సునీత, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్లను సన్మానించిన ఎంపిపి, ఎంపిడిఓ

*తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న నలుగురిని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి సన్మానించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నేషనల్ పంచాయితీ అవార్డుల ఎంపికలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆపరేటర్లు నిర్విరామంగా విధులు నిర్వర్తించారని గుర్తు చేశారు. ఆపరేటర్లు పి. శ్రీకాంత్, ఏపూరి రామారావు, మేడిద రామారావు, నరేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొండపల్లి శ్రీదేవి, ఏపిఓ కోటయ్య, పిఆర్ ఎఈ అశోక్, కార్యదర్శి కె. నాగేశ్వరరావు, వై. శ్రీనివాసరావు, నరసింహారావు, డి. వెంకటలాల్, శీలం కోటారెడ్డి, జీవీఆర్, తేళ్ళూరి రఘు, ఎస్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# పిహెచ్‌సి ని తనిఖీ చేసిన ట్రైనీ కలెక్టర్

*కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఖమ్మం ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం అమలు తీరుతెన్నులను పర్యవేక్షించారు. సిబ్బంది పనితీరు, మహిళలకు అందిస్తున్న వైద్యసేవలు, మహిళల హాజరు ను పరిశీలించి పలు



సలహాలు, సూచనలు చేశారు. ఆరోగ్య మహిళ



పథకం వలన కలుగుతున్న ప్రయోజనాలను మహిళలను అడిగితెలుసుకున్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు, కంటి అద్దాల పంపిణీ, శిబిరాల నిర్వహణ, లక్ష్యసాధనకు తీసుకుంటున్న చర్యలను డాక్టర్ నెల్లూరి చందన, ఆరోగ్య విస్తరణాధికారిబానోత్ దూప్‌సింగ్‌ను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆసుపత్రి అభివృద్ధి పనులను కూడా పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసేందుకుచర్యలను



వేగవంతం చేయాలని కోరారు. ప్రభుత్వ వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు, రోగులకు డాక్టర్లు, సిబ్బంది మెరుగైన వైద్యసేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అజ్మీరా రాందాస్, జర్పుల రామారావు, కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్ , డాక్టర్‌వందన , హెచ్‌ఇవో దూప్‌సింగ్, స్టాఫ్‌నర్సు పుష్పలత, ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరావు, ఫార్మాశిష్టులు సిరాజ్ ఉన్నీసాబేగం, కొత్తపల్లి కృష్ణారావు, ఆయుర్వేద విభాగం శంకర్, శ్రీనునాయక్, ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## కూలీల ట్రాక్టర్ పల్టీ -నలబై మందికి గాయాలు



*ఇల్లెందు, ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామం సమీపంలో మిర్చి కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ పల్టీ కొట్టిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. సుమారు నలబై మంది కూలీలతో



వెళ్తున్న ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న వారిలో 25 మందికి గాయాలయ్యాయి. కొందరికి తీవ్ర గాయాలవ్వగా, మరికొందరికి స్వల్పగాయాలయ్యాయి. గాయాలైన వారందరినీ ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడంతో అక్కడి ప్రభుత్వ వైద్యులు తక్షణమే మెరుగైన వైద్యం సకాలంలో అందించారు. తీవ్రగాయాలైన వారిని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో సరిపడ వైద్యులు ఉండటంతో సకాలంలో క్షతగాత్రులకు మంచి వైద్యం అందింది. పేర్లు వివరాలు తెలియాల్సి ఉంది.

## దగ్ధమైన జామాయిల్ తోటను సందర్శించిన ట్రాన్స్‌కో అధికారులు

*కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ఊట్కూర్ గ్రామంలో దగ్ధమైన జామాయిల్ తోటను కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏడి ఆనంద్‌కుమార్, ఏఈఎన్. శ్రీనివాసులు, లైన్ఇన్స్‌పెక్టర్ శంకర్, స్థానిక లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్, జూనియర్ లైన్‌మెన్ నాగేశ్వరావులు మంగళవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్లనే జామాయిల్ తోట దగ్ధమైందని తెలిపారు. చెట్లపై కోతుల దండు సంచరించి అవి కొట్టుకుంటూ విద్యుత్ తీగలపైపడటంతో ఒకదానికి మరోకటి అంటుకోవడంతో సర్క్యూట్ జరిగి తీగలు తెగి తోటపై పడటంతో ప్రమాదవశత్తూ ఈ సంఘటన జరిగిందని వారు తెలిపారు.

## బిల్లుపాడు పాఠశాలలో రక్తహీనతపై అవగాహన



*తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త*

పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బిల్లుపాడు జట్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం స్కూల్ పిల్లలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. గర్భిణీలకు, బాలింతలకు, పిల్లల తల్లులకు, కిషోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ కృష్ణకుమారి, సూపర్‌వైజర్ రోజా కరుణకుమారి, ఎఎన్ఎంలు, ఎడబ్ల్యూటీలు, ఆశా వర్కర్లు, స్కూల్ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.




# 10వ తరగతి పరీక్షలకు సిద్ధంగా ఉండాలి

**-డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి**

భద్రాచలం ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారం సమయానుకూలంగా అందించి, వచ్చే నెల 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు సిద్ధంగా ఉండేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, డిప్యూటీ వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రధానోపాధ్యాయులు, వార్డెన్, డిప్యూటీ వార్డెన్‌లతో 10వ తరగతి నిర్వహణలపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమపాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ స్థానికంగా ఉండి పిల్లలు యొక్క ఆరోగ్య పరిస్థితులు గమనిస్తూ పరీక్షలు బాగా రాసే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షా కేంద్రాలకు సకాలంలో వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాతావరణం మార్పు, ఎండలు ముదురుతున్నందున ప్రతి పాఠశాలలో మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని, పిల్లలకి మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారంతో పాటు, మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలు దూరంగా ఉంటే రవాణా సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని, పరీక్షాలు కాగానే తిరిగి వారిని ఆయా పాఠశాలల్లో సురక్షితంగా చేరవేసి వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనించి ఎవరైనా పిల్లలు అస్వస్థతగా ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని, ముఖ్యంగా సబ్జెక్ట్ టీచర్లు పిల్లలందరూ మీ యొక్క సబ్జెకట్టు పట్ల ఏవిధంగా ఉన్నది తెలుసుకొని వారికి పరీక్షల ఏవిధంగా రాయాలో తరిఫీదు ఇవ్వాలని, ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్ తప్పనిసరిగా పిల్లల యొక్క చదువు గమనించి వారు 10వ తరగతి పరీక్షలు కాగానే ఆ విద్యార్థుల దగ్గర్నుండి 10వ తరగతి పుస్తకాలు తీసుకొని ప్రతి ఆశ్రమ పాఠశాలలో బుక్‌బ్యాంక్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, భద్రాచలం ఏటిడిఓ నర్సింగరావు, దమ్మపేట ఏటిడిఓ చంద్రమోహన్, ఇల్లందు ఏటిడిఓ రూపాదేవి, అసిస్టెంట్ ఏసీఎంఓ భావ సింగ్, 40 పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్‌లు, డిప్యూటీ వార్డెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న జరిగే సీపీఐ పోరుయాత్రను జయప్రదం చేయండి

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజ్ అయోధ్య**

సారపాక ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గపహాడ్ మండలం సారపాక కపర్తి భవనంలో సీపీఐ మండల కార్యవర్గ సమావేశం సబ్కా నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య మహిళా సంఘం అధ్యక్షులు మొన్న లక్ష్మీకుమారి, పినపాక నియోజకవర్గం కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజ్ అయోధ్య మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 నుండి మన జిల్లాలో జరగబోయే సీపీఐ పోరుయాత్రను జయప్రదం చేయాలని, ఈ యాత్ర పాలకుల కనువిప్పు కలిగించే విధంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం జాతి సంపదను దోచిపెడుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు కష్టార్జితంతో నిర్మించుకున్న రైల్వే ఎల్ఐసీ బ్యాంకులో బొగ్గు గనులు, విమానాశ్రయాలు వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఆదానీ లాంటి కుబేరులకు కట్టబెట్టి దేశాన్ని దివాళి అంచులకు చేర్చారని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య విభేదాలు పెట్టి ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా సభ్యులు అలవాల సీతారామరెడ్డి, పేరాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి ముద్వా వెంకటేశ్వరావు, లడ్డ, సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం, సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, ఏఐటీయూసీ అధ్యక్షులు ఎండి.సాజిద్, ఏఐవైఎఫ్ ఎండి.జహీర్, మహిళా సంఘం నాయకురాలు పిచ్చమ్మ, మల్సూర్ ముదిగొండ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ

చర్ల ప్రభాతవార్త :

గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో చర్ల మండలంలోని సింగాసముద్రం గ్రామంలోని జిటిఎస్ఎస్ డేకేర్ సెంటర్‌లోని 104 మంది నిరుపేద విద్యార్థులకు 10 కీలోల బియ్యం, సబ్బులు, కందిపప్పు, గోధుమ పిండి, ఉప్పు, ఉప్మారవ్వ కేజీ ప్యాకేట్లను చర్ల తహసిల్దార్ భరణిబాబు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ కేర్ సెంటర్ ఇంచార్జి పూజారి లక్ష్మీనారాయణ, సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణరెడ్డి, సైదులు, సతీష్, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్, డే కేర్ సెంటర్ సిబ్బంది, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో మంగళవారం బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు సాయికుమార్ చార్యులు, సత్య ద్వారక ప్రసాద్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీటిలో భాగంగా ఉదయం బాలభోగనివేదన, పంచామృత స్థానం, అభిషేకం, పసుపునోట్టి, స్వామివారిని పెండ్లి కొడుకు చేయుట, అలంకారం, కీర్ధప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటలకు గోపూజ, 6 గంటలకు విష్ణుర్వేదపూ కృతిక్ వరణం, కంకణ ధారణ, వాస్తు ప్రయోగవరణం, ద్వాజరోహణం, చతుస్థార్ధన కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## రామాలయంలో జరిగే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి మంగళవారం ఖమ్మం జిల్లా ఖమ్మంకు చెందిన యరమళ్ళ సుదర్శనరావు, ఇందిరాదేవీ దంపతులు లక్ష రూపాయలను దేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ స్వామి వారి దర్శనార్ధం భద్రాద్రి దేవస్థానం విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## ముఖ్యమంత్రిపై అవాక్కులు, చవాక్కులు చేయడం తగదు

**-బీఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఇంచార్జ్ మానె రామకృష్ణ**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ, మండల అధ్యక్షులు ఏ.తిరుపతిరావు మాట్లాడుతూ.. ఆత్మీయ సమ్మేళన సభ పేరుతో మొన్న పెట్టిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెల్ల వెంకటరావు పెట్టిన సభలో బిఆర్ఎస్ పార్టీ పేరు చెప్పుకొని ప్రజలను సమీకరించి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అవాకులు చవాకులు చేయడం తగదని, దాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఇంతకాలం పార్టీ పేరు చెప్పుకొని తిరుగుతూ ప్రభుత్వం ఇచ్చిన సౌకర్యాలు వాడుకుంటూ రూ.100 కోట్లు, రూ.1000 కోట్లు ఇప్పుడు గుర్తొచ్చిందా మీకు పార్టీలో ఉన్నంతకాలం గుర్తు రాలేదా, అప్పుడు గుర్తుకరాని కోట్లు ఇప్పుడు పార్టీని వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి అవి మాట్లాడుతూన్నారు. కానీ నిజంగా రాముడు మీద ప్రేమ ఉండి మాట్లాడుతున్నారా కల్లి బుల్లి మాటాలు చెప్ప ప్రజలను మభ్యపెట్టి అబ్బం కడుపుకుందామంటే ప్రజలు ఎవరూ దానికి సిద్ధంగా లేరని గ్రహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండిశెట్టి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు తిప్పన సిద్ధులు, తాళ్ల రవికుమార్, మండల ఉపాధ్యక్షులు చింతాటి చిట్టిబాబు, నర్రా రాము అధికార ప్రతినిధి బల్లా రాంబాబు, గ్రంధాలయ చైర్మన్ మామిడి పుల్లారావు, మాజీ మండల ప్రెసిడెంట్ యశోధ నగేష్, పెద్దినేని శ్రీనివాస్, నక్కా ప్రసాద్, చాట్ల రవికుమార్, ఎల్‌వి తదితరులు పాల్గొన్నారు.



# రాహూల్‌గాంధీ అనర్హతవేటు అప్రజాస్వామికం

## -సంకల్పదీక్షలో కాంగ్రెస్‌నాయకులు



మధిర,మార్చి28ప్రభాతవార్త

ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహూల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హతవేటు వేయడం అప్రజాస్వామిక చర్యగా కాంగ్రెస్‌పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం మధిరలో ఏఐసిసి,పిసిసి అధ్యక్షులు మల్లిఖార్జునఖర్గే, రేవంత్‌రెడ్డి, సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క పిలుపు మేరకు మండలపార్టీ అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ అధ్వర్యంలో సంకల్పదీక్షను నిర్వహించారు. ఈసం దర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంకోసం ప్రాణాలను అర్పించిన చరిత్ర కలిగిన గాంధీకుటుంబంపై కక్షపూరితంగా ప్రధాని నరేంద్రమోడి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక, దేశభవిష్యత్‌కు ప్రతిబంధకాలుగా మారే నిర్ణయాలకు వ్యతిరేకంగా చేపటడుతున్న కార్యక్రమాలను తప్పుపడుతున్న,కాంగ్రెస్‌పార్టీతో పాటు ఇతర ప్రతిపక్షపార్టీల నాయకులపై దర్యాప్తు సంస్థలను ఉపయోగిస్తూ నిరంకుశ,నిర్భంద చర్యలకు దిగజారడం ద్వారా రాజ్యాంగం కల్పించిన ప్రశ్నించేహక్కును, ప్రజాస్వామ్య విలువలను విఘాతం కల్పిస్తున్నదని విమర్శించారు. పరువునష్టం కేసులో రాహూల్‌గాంధీపై దేశంలో అత్యున్నత విలువలు కలిగిన న్యాయవ్యవస్థను కూడా తమ ప్రతీకార చర్యలకు పరోక్షంగా ఉపయోగించుకోవడం, న్యాయస్థానం ఇచ్చిన వెసులుబాటు ఆదేశాలనుకూడా పరిగణలోకి తీసుకోకుండా కక్షపూరితంగా పార్లమెంట్‌సభ్యత్వాన్ని రద్దు చేయడం కేవలం పార్లమెంట్‌లో అదానీవ్యవహారంపై రాహూల్ చేసిన ప్రసంగానికి పర్యవసానంగా చేసిందేనని దేశప్రజలకు తెలుసన్నారు. బ్రిటీష్‌పాలనను తలపించేలా జరుగుతున్న కేంద్రప్రభుత్వ పాలనలో మోడీకి అనుకూలంగా ఉంటే ఒకవిధంగా లేకుంటే మరోవిధంగా ఈడి,సిబిఐలను ప్రయోగించడం జరుగుతోందని, ఇందుకు గడిచిన 8ఏళ్ళలో ఈరెండు దర్యాప్తు సంస్థలు నమోదుచేసిన కేసుల్లో 80శాతం ప్రతిపక్షపార్టీల నాయకులపైనే కావడం గుర్తించాలన్నారు. దేశభద్రతకు, ఆర్థికస్థితికి, ప్రజాజీవనానికి విఘాతంగా కొనసాగుతున్న కేంద్రప్రభుత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడాల్సిన అవసరం నెలకొన్నదన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్‌అధ్యక్షులు చావావేణు, కందిమల్ల వీరబాబు, మిర్యాలరమణ,బోనకల్,ఎర్రుపాలెం,చింతకాని,వయిదిగొండ మండలాల అధ్యక్షులు గాలిదుర్గారావు, వేమిరెడ్డిసుధాకర్‌రెడ్డి, అంబటివెంకటేశ్వర్లు, కొమ్మినేనిరమేష్,రంగాహనుమంతరావు,బాలరాజు,పులిబండ్లచిట్టిబాబు,బాణావత్‌రమణ,మదార్ సాహెబ్,తూమాటినవీన్‌రెడ్డి,అద్దంకిరవి,కర్నాటిరామారావులతో పాటు నియోజకవర్గపరిధిలోని పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# అధికార అండదండలతో అక్రమం

## -దొడ్డిదారిన ఇసుకరవాణా-కూపన్లు ఒకచోటకు తోలకాలు మరోచోటుకు

### -చినమండవ మున్నేరులో ఓప్రజాప్రతినిధి ఆగడాలు-మాఫియాను తలపిస్తున్న అర్ధరాత్రి ఇసుకరవాణా

చింతకాని,మార్చి28ప్రభాతవార్త

రాజకీయ అధికార అండదండలతో పేట్రేగిపోతున్న ఓమండలస్థాయి ప్రజాప్రతినిధి కొందరు మండలంలో చేస్తున్న అర్ధరాత్రి ఇసుకరవాణా మాఫియాను తలపించేదిగా మారి తారాస్థాయి చేరింది. మండలానికి పెద్ద దిక్కుగా ఉంటూ మంచిచెడులను చెప్పాల్సిన నాయకుడు తనతో పాటు అనుచరవర్గాన్ని ఏర్పాటుచేసుకుని ఈ ఇసుక అక్రమవ్యాపారానికి ఒడికట్టారు. అధికారపార్టీకి చెందిన నాయకున్నైన తతను ఎవరు ఆపుతారన్న ధీమాతో పాటు నేనేది చెపితే అదేవేధంగా అనుకున్నారేమో యమదర్జాగా అక్రమంగా ఇసుకరవాణాకు పాల్పడుతున్నారన్న విమర్శలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి. మండలంలోని చినమండవ మున్నేటి ఇసుకకు డిమాండ్ ఎక్కువ, ఏమండలంలో లేని రెవెన్యూ చింతకాని మండలం నుండి ప్రభుత్వ ఖజానాకు చేరుతుందనే టాక్ ఉంది. ఇక్కడి



ఇసుకకు ఇతర రాష్ట్రాల నుండి కూడా డిమాండ్ ఉంది. అయితే నిబంధనల మేరకు ఇక్కడి ఇసుకను తోలుకోవడానికి రెవెన్యూ శాఖ ద్వారా అనుమతిపొంది. నిర్ణయించి మొత్తాన్ని చలానాగా చెల్లించడం ద్వారా ఇచ్చే కూపన్‌లను పొందడం ద్వారా ఇసుకను తరలించుకోవాల్సి ఉంది. ఇందుకు భిన్నంగా ఎలాంటిఅనుమతులు, కూపన్లు లేకుండానే మున్నేటి నుండి ఇసుకను దర్జాగా దొడ్డిదారిన అర్ధరాత్రి వేళల్లో పెద్దఎత్తున్న ట్రాక్టర్లతో తరలిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఒకవేళ ఒకటి రెండు కూపన్‌లు తీసుకున్నా నిబంధనలు ఉల్లంఘించి నిర్ధేశిత అనుమతి ఉన్న ప్రాంతాలకు కాకుండా వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారన్న ఆరోపనలు కూడా ఉండడం గమనార్హం. చిన్నమండవ మున్నేటిలో ఓమండలప్రజాప్రతినిధి అయనకు తోడు కొంతమంది అధికారపార్టీకి చెందిన నేతలు చేస్తున్న నిశీధిరాత్రి ఆక్రమాల ఆగడాలకు అడ్డుకట్టవేసే వారే కరువయ్యారన్న విమర్శలతో కూడిన ఆవేదనను పలువురు వ్యక్తంచేస్తున్నారు. ఇంత జరుగుతున్నా చెవుటోడిముందు శంఖం ఊదినట్లుగా పర్యవేక్షించాల్సిన నియంత్రించాల్సిన అధికారయంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. ఉన్నతాధికారులైనా ఇప్పటికైనా స్పందించి ఈ అక్రమదందాకు చరమగీతం పాడాలని పలువురు కోరుతున్నారు.

## అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలి

మరిపెడ, మార్చి28, ప్రభాతవార్త

ప్రభుత్వ అధికారులు ఏ కార్యాలయంలో, ఎక్కడ విధులు నిర్వర్తించినా అంకితభావంతో విధులు నిర్వహిస్తే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి ఆధ్వర్యంలో ఇంచార్జ్ కమీషనర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సత్యనారాయరెడ్డికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన మరిపెడ మున్సిపాలిటీలో తనదైన శైలిలో ముద్రవేశారన్నారు. అధికారులు చేసిన పనితీరు ప్రజల మనసులో సుస్థిరస్థానాన్ని



సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఏ.రాజు, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపిడివో కేలోతు ధన్‌సింగ్, వార్డుకౌన్సిలర్లు, అంగన్‌వాడీటీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకెళ్లాలి

మరిపెడ, మార్చి28, ప్రభాతవార్త

దివ్యాంగులు సమాజంలో మనోధైర్యంతో ముందుకెళ్లాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కార్యాలయంలో నిర్వహించిన దివ్యాంగుల కృత్రిమ అవయవాల గదిని చైర్‌పర్సన్ గుగులోతు సింధూరతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాక్సిడెంట్‌లో గాని, సాధారణంగా గాని కాలు,చేతులు కోల్పోయిన దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీచేయడం గొప్ప విషయం అన్నారు. సమాజంలో దివ్యాంగులు చిన్నచూపుకు గురికాకుండా సమాజంలో అందరితో సమానంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ కమీషనర్ ఏ.రాజు, వార్డుకౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## 'సైబర్‌థీవ్స్' షార్ట్‌ఫిల్మ్ విడుదల



మధిరటౌన్,మార్చి28ప్రభాతవార్త

రాష్ట్రంలో దేశంలో పెరిగిపోతున్న సైబర్‌నేరాలపై అవగాహన కల్పించేవిధంగా నిర్మించిన సైబర్‌థీవ్స్ షార్ట్‌ఫిల్మ్‌ను మధిర సిఐ ఒడ్డేపల్లిమురళి మంగళవారం యూట్యూబ్‌లో విడుదల చేసారు. మధిరకు చెందిన యువదర్శకుడు అశోక్‌కుమార్ దర్శకత్వంలో నటుడు ప్రవీణ్‌చిన్నా నటించిన ఈషార్ట్‌ఫిల్మ్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని నేరగాళ్ళు ఏవిధంగా మోసాలకు గురిచేస్తున్నారో ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్యం కల్పించేదిగా ఈచిత్రం రూపొందించడం అభినందనీయమని సిఐ మురళి అభినందించారు. ఈచిత్రంలో తేజస్వి,భాస్కర్ నటించగా,కెమెరా వెంకటప్రవీణ్, తదితరులు చేసారు. ఈకార్యక్రమంలో వనమాసూరి, యర్రగుంట రమేష్,ఎఆర్.సమీర్, దోర్నాల రామకృష్ణ,మీరా తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ కుటుంబంపై కమలం సర్కార్ కుట్ర



కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు,ఎంపీ రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వ రద్దుకు నిరసనగా వారికి మద్దతుగా మంగళవారం నిర్వహించిన సంకల్ప సత్యదీక్ష శిబిరంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.దేశం కోసం స్వతంత్రం తీసుకొచ్చిన గాంధీ కుటుంబం, దేశ ప్రజల కోసం ప్రాణాలు వదిలిన కుటుంబం పట్ల బీజేపీ ప్రభుత్వం ప్రజా క్షేత్రంలో పోరాడకుండా, కోర్టులను, జడ్జీలను అధికారాలను ఉపయోగించి,2 సంవత్సరాల జైలు శిక్ష పడే విధంగా చేసి దేశంలో వారి కుటుంమును అప్రతిష్టపాలు చేయడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.దానిని పెద్ద ఎత్తున కార్యకర్తలు తిప్పి కొట్టి రాహుల్‌గాంధీ కుటుంబానికి ప్రతి కార్యకర్త అండగా ఉండి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నమ్మరసం మిచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ దీక్షా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు,నల్లమోతు వెంకటనర్సయ్య,చామంతుల విశ్వనాథం,కొర్రా రాములు,కామేపల్లి ఉపసర్పంచ్ అజ్మీరా అర్జున్,తాళ్లగూడెం గ్రామశాఖ అధ్యక్షులు పుచ్చకాయల అప్పారావు,ఇల్లందు యోజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు,యువజన కాంగ్రెస్ నాయకులు మాలోతు బావుసింగ్,మాలోతు ప్రేమ్‌కుమార్, లావుడ్యా వినోద్ పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి ఆలయ హుండి లెక్కింపు

కురవి, మార్చి28, ప్రభాతవార్త

భద్రకాళిసమేత వీరభద్రస్వామి దేవాలయ హుండిలెక్కింపు మంగళవారం నిర్వహించారు. గత మూడు నెలలకు గాను స్వామివారి హుండి ఆదాయం రూ.39,13,923కాగా, అమ్మవారి హుండి ఆదాయం రూ.13,30,682 వచ్చాయని మొత్తంగా ఆలయ హుండి లెక్కింపులో రూ.52,44,605 వచ్చాయని తెలిపారు.




## క్రీడా కారులను ప్రోత్సహిస్తాం

### -బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్

*కొత్తగూడెం స్పోర్ట్స్, మార్చి 28 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రమేష్‌కుమార్ మక్కడ్, దుంద్ర రమేష్‌లను జిల్లా క్రీడా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇనిగాల మొగిలి మాట్లాడుతూ... విద్యార్థి దశలో క్రీడల పట్ల ఎంతో ఆసక్తితో అనేక క్రీడా కార్యక్రమాల్లో పాల్గొని అనేక బహుమతులు గెలుపొంది వారు లాయర్లుగా సేవ చేస్తూ బార్ అసోసియేషన్‌లకు ప్రతినిధులుగా ఎంపిక అవడం సంతోషకరమని, క్రీడలకు కూడా వారి సహాయ సహకారాలను అందజేయాల్సిందిగా క్రీడా సంఘాల ప్రతినిధులు వారిని కోరడమైంది. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మక్కడ్ మాట్లాడుతూ... ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమవంతు ప్రోత్సాహం అందిస్తామని, కొత్తగూడెంలో జరిగే పలు క్రీడా కార్యక్రమాలకు సహాయ సహకారం అందించడంతో పాటు క్రీడా కార్యక్రమాల నిర్వహణలో భాగస్వాములు అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వ్యాయామశాల శిక్షకులు కృష్ణారావు, కాశీహుస్సేన్, పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు, శిక్షకులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై కమిషనర్‌కు ఫిర్యాదు

*పాల్వంచ, మార్చి 28 - ప్రభాతవార్త:*



పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌కు గ్రీన్ ఎర్త్ సొసైటీ పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. అనంతరం కమిషనర్‌కు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు వచ్చినందుకు సన్మానించారు. కోనో కార్పస్ మొక్కలు తొలగించాలని రమేష్‌రాథోడ్ కోరారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం రోడ్లు తవ్వి అలానే వదిలేశారని, వాటిని పున: నిర్మాణం చేయాలని, ఆహార విక్రయ కేంద్రాలు వెనిగర్‌లో ముంచి రోజుల తరబడి ఉన్న వాటిని అమ్ముతున్నారని, ప్రతీ హోటల్, రెస్టారెంట్‌ల ముందు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నంబర్ ఉండలా చూడాలని, విచ్చలవిడిగా అజినోమోటో చైనీస్ సాల్ట్‌ని సుప్రీం కోర్టు మార్చి 3 నుంచి నిషేదించిన ప్రమాదకర క్యాన్సర్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, నిషేది సాల్ట్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని, వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలినేని సత్యనారాయణ, దాసరి కిరణ్ కుమార్, సపావట్ బాలకృష్ణ, జనార్ధన్ రెడ్డి, నాగూర్ వలీ పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొంటున్న లక్ష్మణ్ నాయక్

*ఇల్లెందు రూరల్, మార్చి 28 - ప్రభాతవార్త:*



ఇల్లెందు మండలంలోని దనియాలపాడు సేవ్యాతండా గ్రామంలో బుధవారం జరగబోయే బొడ్రాయి , ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్టకు టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ రానున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్న గ్రామ పెద్దలు సేవ్యా నాయక్ తన గృహానికి వెళ్లి ఆహ్వాన పత్రం అందించారు. తనవంతు సహాయం చేస్తానంటూ లక్ష్మణ్ నాయక్ చెప్పారు. ఆంజనేయులు, రమేష్, సురేష్, జగన్‌లు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు అప్రజాస్వామికం

- భట్టి ఆదేశాలతో కేశబోయిన అధ్యక్షతన నిరసన దీక్ష
- అధిక సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు
- సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు
- నిరసనతో దద్దరిల్లిన మండల కేంద్రం



*చంద్రుగొండ, మార్చి 28 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ నేత ఎంపీ రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేస్తూ నరోటీసు ఇవ్వడం అప్రజా స్వామికం అని కాంగ్రెస్ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి అన్నారు. రాహుల్‌గాంధీ సభ్యత్వం రద్దు చేస్తూ నోటీసు ఇవ్వడం నిరసిస్తూ కాంగ్రెస్ యువ నాయకుడు కేశబోయిన నరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం మండల ప్రధాన కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు, కార్యకర్తలు నిరసన దీక్ష నిర్వహించారు. దీక్షా శిబిరాన్ని యువ నాయకుడు కేశబోయిన నరసింహారావు దీక్షలో కూర్చున్న నాయకులకు పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు. అనంతరం జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రాజకీయాల్లో కక్ష పూరిత వాతావరణం సృష్టిస్తుందని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర ఉన్న కుటుంబం ఉందని, అంటే అది గాంధీ కుటుంబమేనని అన్నారు. ప్రతిపక్షాలపై సీబీఐ ఈడీ దాడులు చేయడమే పనిగా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిన ఇటువంటి బీజేపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దేశ ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. రాహుల్‌గాంధీ సభ్యత్వం రద్దు చేస్తూ ఇచ్చిన నోటీస్‌పై ప్రతిపక్ష పార్టీలు నాయకులు సైతం రాహుల్‌గాంధీ సభ్యత్వం రద్దు చేయడం నిజంగా అప్రజా స్వామికమే అంటూ మద్దతు తెలుపుతున్నారు. మోడీకి మూడింది కాబట్టే అధికారాన్ని అడ్డుపెట్టుకొని దిగజారిన రాజకీయాలు చేస్తున్నారని, కావున గల్లీ నుంచి ఢిల్లీ వరకు నాయకులందరూ ముందుకు వచ్చి నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. దీక్షా శిబిరాన్ని తాటి వెంకటేశ్వర్లు సందర్శించి సంఘీభావం తెలపడంతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపిందని జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విధిగా నాయకులు కార్యకర్తలు పాలొనగని విజయవంతం చేయడం చూస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అనటానికి ఇదే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు, సర్పంచ్‌లు మదునదకూర్ గ్రామ సర్పంచ్ వినోద్, తిప్పనపల్లి సర్పంచ్ పార్వతి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు బడుగు కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు అంతటి రామకృష్ణ, బొర్ర సురేష్, సీహెచ్ రాములు, సంక కృపాకర్, ఇంజం అప్పారావు, నాగభూషణం, శంకర్, అన్వర్, మాజీ చంద్రుగొండ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి పాల్గొన్నారు.

## పోలీస్ అభ్యర్థులకు ఫైనల్ పరీక్ష కోసం మెటీరియల్ పంపిణీ

*కొత్తగూడెం, మార్చి 28 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో పోలీస్ ఫిజికల్ ట్రైనింగ్‌లో అర్హత పొందిన అభ్యర్థులకు ఫైనల్ పరీక్ష నిమిత్తమైన కాంపిటేటీవ్ ఎగ్జామ్ మెటీరియల్‌ను కొనుగోలు చేసి అర్హత సాధించిన అభ్యర్థులకు ఏరియా జీఎం జక్కం రమేష్ చేతుల మీదుగా అందించారు. అభ్యర్థులు కష్టపడి చదివి మంచిగా పరీక్ష రాసి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, అధి కారులు సామ్యూల్ సుధాకర్, సీఎంవోఏఐ నుంచి రామకృష్ణ, అభ్యర్థులు, కో ఆర్డినేటర్ సాగర్, శ్రీనివాసరెడ్డి, రామాల ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికం

*పాల్వంచ, మార్చి 28 - ప్రభాతవార్త:*



రాహుల్‌గాంధీపై అప్రజాస్వామికంగా అనర్హత వేటు వేసి పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేసినందుకు నిరసనగా పాల్వంచ పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట నోటికి నల్లరంగు రిబ్బన్ కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. పాల్వంచ పార్టీ కాంగ్రెస్ పట్టణ అద్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. రాజకీయ వేదికలో మాట్లాడిన మాటలను వక్రీకరించి అనర్హత వేటు వేయడం సరికాదని అన్నారు. అలా అనర్హత వేటు వేయాల్సి వస్తే ముందుగా బీజేపీ నాయకులపైనే వేయాలని మోడీకి హితవుపలికారు. ఎన్ని కుట్రలు చేసినా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేని, కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీయే ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బద్లి కిషోర్, కొండ వెంకన్న గౌడ్, రాము నాయక్, వానపాకుల రాంబాబు, షఫీ, భానుతేజ, సూర్యకిరణ్‌లు పాల్గొన్నారు.

## బీఎస్పీలో భారీగా చేరికలు

*పాల్వంచ టౌన్, మార్చి 28 - ప్రభాతవార్త:*



బహుజన్ సమాజ్ పార్టీలో మంగళవారం రాత్రి భారీగా చేరికలు జరిగాయి. పాల్వంచ మండలంలోని సోములగూడెం పంచాయతీలో బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ సమక్షంలో మొత్తం 18 మంది పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. జమ్మల వెంకటేశ్వర్లు, కుమారి, రమేష్, త్యాగమ్మ, పూజల నాగమ్మ, వెంకట్రా మమ్మ, వాణి, సుశీల, మహాలక్ష్మీ, వినోద్, లక్ష్మమమ్మ, మణెమ్మ, కాంత మ్మ, తిరుపతయ్య, రామారావు, సత్యవతిలకు కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. జెట్టి ఆనందరావు, పట్టణ అధ్యక్షుడు కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు మల్లికా పాల్గొన్నారు.

## 7వ రోజు వైభవంగా దేవీ వసంతనవరాత్రులు

*పాల్వంచ, మార్చి 28 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో వసంత నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఏడవ రోజు ఉదయం సుప్రభాత సేవ, నాదనీరాజనం, వేదపారాయణ, శ్రీసూక్త పారాయణ, సూర్యనమస్కారాలు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, జపములతో పాటు ప్రత్యేకంగా మంగళవారం కావడంతో ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం లక్ష కుసుమాలతో లక్షకుసుమార్చన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు సేస్వీకరించారు.



## నవమి దృష్ట్యా భద్రాచలంలో ట్రాఫిక్ ఆంక్షలు : ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, మార్చి 28 - ప్రభాతవార్త:

శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 29, 30, 31 తేదీల్లో భద్రాచలం వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా భారీ వాహనాలు, గూడ్స్ వాహనాలు, ఇతర పెద్ద వాహనాలను పట్టణంలో రాకుండా నిషేదించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. భారీ గూడ్స్ వాహనాలు అత్యవసరమైతే తప్ప పట్టణంలో రాకుండా పోలీసులు ఆంక్షలను గమనించాలని కోరారు. కల్యాణం, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమాల సందర్భంగా మిథాల స్టేడియం చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు విధించే అవకాశం ఉన్నందున ఈ విధమైన నిబంధనలు పాటించాలని వాహనదారులకు సూచించారు. ఇప్పటికే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూ ఆర్ కోడ్‌ను ఆన్లైనన లింక్‌ను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ మూడు రోజుల పాటు భద్రాచలం పట్టణానికి విచ్చేసే భక్తులు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**- ప్రారంభించిన టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్**

కొత్తగూడెం, మార్చి 28 - ప్రభాతవార్త:



సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏరియా జీఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు ఏరియాలోని 2 ఇంక్లైన్ ప్రాంతంలో మంగళవారం హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ప్రారంభించారు. చక్కెర వ్యాధి, బీపీ, గుండెకు సంబంధించిన, ఊబకాయమునకు సంబంధించిన, కాలానుగుణంగా వచ్చే వ్యాధులకు వైద్య సేవలు అందించారు. డాక్టర్ జేతరాం ఆధ్వర్యంలో మొత్తం 127 మందికి వైద్య పరీక్షలు చేయగా, స్టాఫ్ నర్సు సీమా, సిబ్బంది వారికి ఉచితంగా మందులు అందించారు. పలు సూచనలు చేశారు. జీకేవోసీ పీవో శ్రావణ్‌కుమార్, సర్పంచ్ నగేష్, ఉప సర్పంచ్ రమేష్, పిట్ సెక్రటరీ నాగరాజు, పంచాయతీ సెక్రటరీ నర్మద, ఏడబ్ల్యూటీ రాధ, మెడికిల్ సిబ్బంది వీరభద్రం, హరినాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

లక్ష్మీదేవిపల్లి, మార్చి 28 - ప్రభాతవార్త:

మండలంలోని హేమచంద్రాపురం ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతులు చదువుతున్ను విద్యార్థులకు డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను మంగళవారం పంపిణీ చేశారు. ప్యాడ్‌లతో పాటు పెన్నులు, పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గుగులోత్ ప్రభాకర్, మోదుగు జోగారావు, ఉజీవ్‌రావు, లావుడ్యా నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నీటి ఎద్దడి సమస్య రాకుండా చూసుకోవాలి

**- పంచాయతీల్లో పర్యటించిన ఎంపీవో రమేష్**

చెంచుపల్లి, మార్చి 28 - ప్రభాతవార్త:



ప్రస్తుత వేసవి ఎండల దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య రాకుండా చూసుకోవాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సకినాల రమేష్ అన్నారు. మండలంలోని 18 పంచాయతీల్లో మంగళవారం ఎంపీవో గుంటి సత్యనారాయణతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు, పాలకమండలి సభ్యులు, స్థానిక ప్రజలతో మాట్లాడి నీటి సమస్యలపై చర్చించారు. స్థానిక లోకల్ సోర్సులు చేతి పంపులు, డైరెక్టు పంపింగ్ సిస్టం, ఎంపీడబ్ల్యూఎస్, మిషన్ భగీరథలతో మంచినీరు సరఫరాపై చర్చించారు. నీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని, నీటి సరఫరా ఎద్దడిని అధిగమించాలని అన్నారు. ఏప్రిల్ 1న అన్ని పంచాయతీ కేంద్రాల్లో, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు భరోసా కల్పించండి

**- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ**

**- ఎస్ఎఫ్‌వై జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 24 గంటల నిరవదిక నిరాహార దీక్ష**

పాల్వంచ/కొత్తగూడెం, మార్చి 28 - ప్రభాతవార్త:



భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీని నిరసిస్తూ 24 గంటల నిరవదిక నిరాహార దీక్ష నిర్వహించారు. దీక్షకు ఎష్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి పవన్ అధ్యక్షత వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని, తెలంగాణలో నిరుద్యోగం రోజురోజుకు తీవ్రమవుతోందని, టీఎస్ పీఎస్సీలోనే 300 పైగా ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉండగా కేవలం 80 ఉద్యోగాలతో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రా వీరభద్రం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీఎంఎస్‌లో చేరికలు

కొత్తగూడెం, మార్చి 28 - ప్రభాతవార్త:



సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) సింగరేణి సంస్థలో పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికుల పక్షాన చేసే పోరాటాలు, వారి హక్కుల పరిరక్షణకు చేసే కృషికి ఆకర్షితులైన కార్పోరేట్ సెంట్రల్ వర్క్‌షాప్, 132 కేవీ సబ్ స్టేషన్, పవర్‌హౌస్‌లో పనిచేస్తున్న 17 మంది కాంట్రాక్టు కారఇ్మకులు మంగళవారం బీఎంఎస్‌లో చేరారు. కేంద్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభాకర్‌రావు అధ్యక్షతన జేబీసీసీఐ కార్యదర్శి మాధవ్‌నాయక్ సమక్షంలో వారు యూనియన్‌లో చేరారు. రాజేష్, డి.రమేష్, ఎస్‌కే కరీం, నాగరాజు, వీరనారాయణ, వినోద్, సరోజ, రమా, ముంతాజ్, ప్రేంభాయ్, లింగమ్మ, కనకలక్ష్మి, సునీల్, తహేరలకు కండువాలు కప్పి ఆహ్వానించారు. పవన్‌కుమార్, నాగేశ్వరరావు, నిర్మల పాల్గొన్నారు.




## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

చెంచుపల్లి, మార్చి 28 - ప్రభాతవార్త:



మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో రైతువేదిక వద్ద ఎంపీపీ నిధులు రూ.4.46 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ బదావత్ శాంతి శంకుస్థాపన చేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ భూక్యా రుక్మిణి, ఎంపీవో సత్యనారాయణ, ఏఈ నాగేందర్, సెక్రటరీ రఘు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ మాలమహానాడు జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సంజీవరావు

కొత్తగూడెం టౌన్, మార్చి 28 - ప్రభాతవార్త:



జాతీయ మాలమహానాడు జిల్లా గౌరవ అధ్యక్షుడిగా డాక్టర్ సోతల సంజీవరావు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. కొత్తగూడానికి చెందిన ప్రముఖ డఆక్టర్ సంజీవరావును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా గౌరవ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

లక్ష్మీదేవిపల్లి, మార్చి 28 - ప్రభాతవార్త:

విధి నఇర్వహణలో భాగంగా టేకులపలిలనకి డ్యూటీ నిమిత్తం వెళ్లి 18.12.2022న రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ కానిస్టేబుల్ మంచినీళ్ల రమేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఎస్‌బీఐ పోలీస్ సాలరీ ప్యాకేజ్ కింద రూ.30 లక్షల చెక్కును మండంలోని చాతకొండ 6వ బెటాలియన్‌లో కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ కమాండెంట్‌లు సీతారాం, నాగభూషనం, కాళిదాసు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీరామనవమికి పర్ణశాల ముస్తాబు

**-శ్రీసీతారాముల కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి**

**-గోదావరి వద్ద స్నానఘట్టాల సమీపంలో పటిష్ట చర్యలు**

**-స్వామి వారి కళ్యాణం తిలకించే విధంగా చలువ పందిళ్ళ నిర్మాణం**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం ముస్తాబైంది. ఈ నెల 30వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతంలో ఉన్న కళ్యాణ మండపం శ్రీసీతారాముల కళ్యాణాన్ని నిర్వహించేందుకు అదికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భద్రాచల దేవాలయానికి అనుబంధంగా ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రం భద్రాచలం నుండి 35 కిలోమీటర్ల దూరంలో దుమ్ముగూడెం మండలంలో ఉంది. భద్రాచలానికి వచ్చే భక్తులందరూ పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తుంటారు. అందుకు తగ్గట్టుగా పర్ణశాలలోని స్వామి వారి దర్శనం చేసుకునే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తుల కొరకు విశ్రాంతి గదులు, త్రాగునీరు, మరుగుదొడ్లు, గోదావరి వద్ద తాత్కాలిక డ్రస్సింగ్ రూములు, తదితర మౌళిక సదుపాయాలను అధికారులు పూర్తి చేశారు. పర్ణశాలలోని దేవాలయం రంగు రంగు విద్యుత్ దీపాలతో అలంకరించారు.



పర్ణశాల గుడి సమీపంలో స్వాగత ద్వారంలను ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుండి తిరుకళ్యాణ మహోత్సవం ప్రారంభమవుతుంది. భద్రాచలం పుణ్యక్షేత్రంలో స్వామివారి కళ్యాణం జరిగే ముహూర్తానికే పర్ణశాలలో కూడా శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. స్వామి వారి కళ్యాణం అనంతరం భక్తులకు తలంబ్రాలు పంపిణీ చేసే కార్యక్రమం కోసం ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేయనున్నట్లు దేవాలయ అధికారులు తెలిపారు. పర్ణశాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావు, గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, పర్ణశాల దేవాలయ అధికారులు తెలిపారు.



## పర్ణశాలలో అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీరామనవమిని పురస్కరించుకుని మంగళవారం దేవాలయంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణ కార్యక్రమం, బేరిపూజ, స్వామివారి తిరువీధిసేవ, తదితర కార్యక్రమాలను ఆలయ పండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. దేవతా ఆహ్వానం, భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శేఖర్, ఆలయ ఇంచార్జ్ ప్రసాద్, ఆలయ సిబ్బంది, ఆలయ వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పొదెం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

ఓం శ్రీ సాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం కూనవరం రోడ్‌లోని రాజీవ్ గాంధీ సెంటర్ నందు శ్రీ రామనవమి సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, భోగాల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బాబాజీ, ఓం శ్రీ సాయి యూత్ అసోసియేషన్ సభ్యులు సాయిబోయిన శ్రీనివాస్, ముదిరాజ్, సంఘం నాయకులు నిర్మల్ రావు, పాండవుల చిన్నారావు, నాగు, నాగార్జున, రాగం సుధాకర్, సాయిబోయిన రాజు, శేషు, రామకృష్ణ, అంబటి నాగరాజు, రాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## గౌరవరం పంచాయతీలో పోషణపక్షం ర్యాలీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల పరిధిలోని గౌరవరం పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్షం ర్యాలీను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. తల్లులకు, పిల్లలకు మిలిట్స్ ఆహారంపై అవగాహన కల్పించారు. అలాగే గౌరవరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలందరికి మిల్లెట్స్ ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటేష్, ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం.నాగేంద్రబాబు, ఉపాధ్యాయులు లక్ష్మి, సూర్యకుమారి, సాయమ్మ, అంగన్‌వాడీ టీచర్స్ ఎం.సృజన, ఎస్.రమణ, కే.వీరమ్మ, టి.నిర్మల, యమున, వి.రమణ, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 28 ప్రభాతవార్త:



ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 32వ డివిజన్ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ ఎదురుగా గుట్టల బజార్‌లో నివాసం ఉంటున్న మున్సిపల్ కార్మికుడు దేశపాక ఉపేందర్ ఇంట్లో అగ్ని ప్రమాదం వలన ఇల్లు, వస్తువులు అన్ని ధ్వసం అయిపోయాయి. విషయం తెలుసుకున్న నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్‌లు మంగళవారం సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను ఓదార్చి 100 కేజీల బియ్యం, నిత్యావసరాలను అందజేశారు. ప్రభుత్వం తరపున సహాయం కోసం సిఫార్సు చేస్తామని అన్నారు.

## ప్రశ్నించే గొంతుకలు సంఘటితం కావాలి : ఊకే రవి

ములకలపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :



ప్రశ్నించే గొంతుకలు మొత్తం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు ఊకే రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ములకలపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా నడవాల్సిన ప్రభుత్వం చట్టవిరుద్ధంగా 200 నుంచి 300 మంది పోలీసులతో జులుం ప్రదర్శించడం, తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి చేయడం, అరెస్టులు చేయడం సరైన పద్ధతికాదని, దీనిని అందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ వచ్చినప్పటి నుంచి నేటివరకు ఆదివాసీ హక్కులను కాలరాస్తూ చట్టాలను తుంగలో తొక్కుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేస్తూ హక్కులు చట్టాలకు తూట్లు పొడుస్తున్నారన్నారు. ప్రశ్నించే గొంతుకలను ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

## భద్రాద్రి రామయ్యకు బంగారు కిరీటం బహూకరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి హైద్రాబాద్‌కు చెందిన రాధిక రాణి బంగారు కిరీటాన్ని బహూకరించింది. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై వచ్చిన ఈమె ముందుగా దేవస్థాన కార్యనిర్వహ ణాధికారి ఆర్.రమాదేవిని కలిసి ఈ కిరీటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## రేగుబల్లి ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మత్తులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని రేగుబల్లి గ్రామ సమీపంలో భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై భారీ గుంత ఏర్పడడంతో ఆ రహదారిపై వెళ్ళే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన డబ్ల్యూ.రేగుబల్లి ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామస్తులు శ్రమధానాన్ని నిర్వహించి భారీ గుంతను పూడ్చారు. ఇటీవల ఆ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు సంబవించడంతో ఉపసర్పంచ్ రామకృష్ణ, గ్రామస్తులను తీసుకుని వెళ్ళి గుంతను పూడ్చారు. దీంతో పలువురు వాహనదారులు, గ్రామస్తులు ఉపసర్పంచ్‌ను అభినందించారు.

# ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి

**- వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌ను తెరిచిన కలెక్టర్ గౌతమ్**

ఖమ్మం, మార్చి 28 (ప్రభాతవార్త):

ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ వెనుక భాగాన ఏర్పాటు చేసిన ఈవిఎం గోడౌన్‌ను వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈసీఐఎల్ నుండి 2,197 వివి ప్యాడ్స్ జిల్లాకు చేరినట్లు,



వాటిని భద్రపరిచేందుకు గోడౌన్ తెరిచినట్లు ఆయన అన్నారు. వివి ప్యాడ్‌లను స్కాన్‌చేసి భద్రపరచాలని, గోడౌన్ లోపల భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెదలు పట్టకుండా చర్యలు తీసుకోవాలని, అగ్నిమాపక పరికరాలు పనిచేసే విధంగా ఉండేటట్లు చూడాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జెడ్పీ సీఈవో వి.వి. అప్పారావు, పీఆర్ఈఈ కెవికె. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి కమర్తపు మురళి, బీజేపీ పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సీపీఐ పార్టీ ప్రతినిధి జి. లక్ష్మీనారాయణ, సీపీఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్‌సీ పార్టీ ప్రతినిధి షేక్. తాజుద్దీన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మర్రి శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# ముక్కోటి దేవతలను శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణానికి ఆహ్వానించిన వేళ ..


**-నేత్రనందపర్వంగా ధ్వజారోహణం కార్యక్రమం**

**-నేడు ఎదుర్కోలు ఉత్సవం**

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త :

శ్రీసీతారామచంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలలో అతి ముఖ్యమైన స్వామి వారి కళ్యాణానికి ధ్వజారోహణ కార్యక్రమంతో ముక్కోటి దేవతలను ఆహ్వానం పలుకుతూ మంగళవారం ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం వద్ద ధ్వజారోహణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి ఉత్సవవిగ్రహాలను బేడా మండపంలోకి తీసుకుని వచ్చి అర్చకస్వాములు ఉదయం అగ్నిప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించి, అనంతరం రామాలయంలో గరుడపటాన్ని ధ్వజస్తంభం మీద ఎగురవేసి ముక్కోటి దేవతలను శ్రీస్వామి కళ్యాణమ హోత్స వానికి రావాల్సిందిగా ఆహ్వానం పలికారు. అనంతరం గ ర ం త్మ ం త ం డ ం ముల్లోకాలకు ఆహ్వానం పలకడానికి పయనమై వెళ్ళినట్లు అర్చకులు తెలియజేశారు. అదేవిధంగా కళ్యాణానికి రక్షకులుగా ఆంజనేయుడు, సుదర్శనుడు, విశ్వక్సేనుడు, గరుత్మంతుడు రామకార్యంలో నిమగ్నమవుతారని తెలియజేశారు. ఈ గరుడపట ధ్వజారోహణ కార్యక్రమంలో గరుడ ప్రసాదాన్ని తింటే





సంతానప్రాప్తి కలుగుతుందనే విశ్వాసంతో అధిక సంఖ్యలో సంతానం కోసం తపించే మహిళా భక్తులు పాల్గొని గరుడ ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులు ఇచ్చారు. సాయంత్రం భేరిపూజ, దేవతాహ్వానం, బలిహరణం, హనుమద్వాహన సేవలు నిర్వహించారు. నేడు శ్రీస్వామి కళ్యాణ మహోత్సవంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఎదుర్కోలు ఉత్సవం, గరుడవాహన సేవ నిర్వహించనున్నారు.

**-వైభవోపేతంగా జరిగిన శ్రీరామయణ మహాక్రతువు**

భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఈనెల 31న జరగనున్న పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక వేడుక మంగళవారం 12కుండదములతో శ్రీ రామాయణ మహాకృతువును 118 మంది రుత్వికులు వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా ఉదయం 7 గంటలకు తిరువారాధన, సేవాకాలం, తీర్థ గోష్ఠి, 8,30 గంటలకు శ్రీరామయణ మహాక్రతువు, (చతుర్వేదహవనములు, శ్రీ రామయణ హవనము, శ్రీ రామ షడక్షరీ, నారాయణ అష్టాక్షరీ మంత్ర హోమములు, 11 గంటలకు సంక్షేప రామాయణ సామూహిక పారాయణము, 11.30 గంటలకు నిత్య పూర్ణాహుతి, పురోడాశ, ప్రసాద వినియోగం నిర్వహించబడునని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5.30 నిమిషాలకు శ్రీ విష్ణు సహస్రనామస్తోత్ర సామూహిక పారాయణము 6 గంటలు శ్రీ రామయణ మహాక్రతుహోమములు, రాత్రి 7 గంటలకు వేదిక వద్ద శ్రీరామయణ ప్రవచనము, రాత్రి 8 గంటలకు నిత్య పూర్ణాహుతి, ఆవధారయల, ప్రసాద వినియోగము నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం స్వామివారికి హనుమద్వాహనసేవ వాహనంపై తిరువీధి సేవ నిర్వహించారు.

# ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఫీల్డ్ ట్రిప్

ఖమ్మం విద్యావిభాగం, మార్చి 28 (ప్రభాతవార్త):

ఈనెల 20 నుండి ఖమ్మం ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న అగ్రిటెక్ ఇంటర్న్‌షిప్‌లో భాగంగా మంగళవారం విద్యార్థులు రఘునాథపాలెం మండల పరిధిలోని జి.కె. తండాలో ఎంపీపీ గౌరీ లాల్య, వ్యవసాయ అధికారి భాస్కర్, గ్రామ సర్పంచ్ పిన్ని సరిత, కోటేశ్వరరావు, గ్రామస్తుల సహకారంతో ఫీల్డ్ ట్రిప్ నిర్వహించారు. దీనిలో విద్యార్థులు రైతుల పంట సాగులో పెట్టుబడి, దిగుబడి, లభిస్తున్న ధర తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలు పంటల సాగు తీరును పరిశీలించారు. ఈ



సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, వ్యవసాయానికి తగిన మద్దతు ధర అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమం రైతుల పంటలకు ఆశించే చీడపీడలు, వాటి నివారణ, వారు ఎదుర్కొనే దిగుబడి వంటి అంశాలు సమగ్రంగా పరిశీలించి కొత్త సాంకేతిక పరిజ్ఞానం నేటి పరిస్థితుల్లో ఎంతో అవసరం అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా వ్యవసాయంపై సమగ్ర విషయ పరిజ్ఞానంతో ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్ కుమార్, స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు నరేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, శివ ప్రసాద్, ప్రవీణ్ కుమార్, రవీంద్ర బాబు, టీపీఓలు సవిత, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

ఖమ్మం, మార్చి 28 (ప్రభాతవార్త):



భవన నిర్మాణాల్లో వేగం పెంచి ఏప్రిల్ నెలాఖరుకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రఘునాథపాలెం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న తహశీల్దార్, పోలీస్ స్టేషన్ నూతన భవనాల నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయ భవనంలో తహశీల్దార్, సిబ్బంది గదులను, రికార్డ్ రూమ్‌లను పరిశీలించి వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది టాయిలెట్స్‌తో పాటు పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేయాలని, పోలీస్ స్టేషన్ భవనంలో వాష్ రూమ్, వెయిటింగ్ షెడ్లు, రిసెప్షన్, ఫెలిసిటేషన్ సెంటర్, పార్కు ప్రణాళిక చేయాలని తెలిపారు. అదేవిధంగా ఖాళీ స్థలంలో మొక్కలు నాటడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రఘునాథపాలెం మండల తహశీల్దార్ నర్సింహారావు, ఎంపీడీవో రామకృష్ణ, పీఆర్ఈఈ ఆదిత్యరాజు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన మేయర్

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 28 (ప్రభాతవార్త):



ఈనెల 30న జరగనున్న శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఖమ్మం లకారం ట్యాంక్‌బండ్‌పై ఖమ్మం కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెప్పోత్సవ కార్యక్రమంలో బోటు అలంకరణ, పార్కింగ్ బాణాసంచా, సాంస్కృతిక కార్యక్రమం, స్టేజీ ఏర్పాట్లను మంగళవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, టౌన్ ఏసీపీ గణేష్, ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్, అర్బన్ తహశీల్దార్ శైలజ తదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, ఫిషరీ, ఆర్అండ్‌బీ, రెవెన్యూ, మున్సిపల్‌ఈఈ, అధికారులు, దేవస్థాన కమిటీ ఈవో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మీకి నివాళులర్పించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 28 (ప్రభాతవార్త):



నగరపాలక సంస్థ ఉద్యోగిని గద్దం భాగ్యలక్ష్మీ పట్టణ ప్రణాళిక శాఖలో విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా సోమవారం రాత్రి గుండెపోటుతో ఆమె హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న నగర మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం కరుణగిరిలో గల భాగ్యలక్ష్మీ నివాసానికి వెళ్లి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సహాయ కమీషనర్ మల్లీశ్వరి తదితరులు ఉన్నారు.




## వాస్తవాలు తెలియకుండా మాట్లాడటం సరికాదు

### -మాదిగ ఐక్య వేదిక పినపాక నియోజకవర్గ కమిటీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28:



దళిత అధికారులపై నిందలు వేయడం సరికాదని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ నాయకుడిని అని చెప్పుకునే అలెం కోటి వాస్తవాలు తెలుసుకోకుండా మట్లాడటం అవివేకం అని మాదిగ ఐక్య వేదిక పినపాక నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు రావులపల్లి రాంమూర్తి, గద్దల నాగేశ్వరరావులు అన్నారు. మంగళవారం వారు స్థానిక మాదిగ ఐక్య వేదిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట టెంటు వేసి దళిత అధికారిపై నిందలు వేయడం మంచి పద్ధతి కాదని వారు అభిప్రాయపడ్డారు. గిరిజనులకు స్థానిక ఎమ్మెల్యే అనుచరులు అన్యాయం చేస్తే బాధితులను ఎమ్మెల్యే దగ్గరకు తీసుకెళ్లి జరిగిన అన్యాయాన్ని ఎందుకు వివరించడంలేదని అన్నారు. దళితులు అమాయకులు వారిని ఎవరూ ఏమి అన్నా మాట్లాడే వారు ఉండరని అనుకుంటే సహించేది లేదన్నారు. బీఎస్పీ పార్టీ అంటే తమకు అభిమానం ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ అంటే గౌరవం ఉందని అటువంటి పార్టీలో నియోజకవర్గ స్థాయి పార్టీలో పని చేస్తూ ఒక దళిత అధికారి పట్ల వివక్ష చూపడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా అలెం కోటి నిజాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. నోటికి వచ్చినట్లు మట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పొదుతూర్తి ప్రసాద్, పొడుతూరి విక్రమ్, గంగారపు రమేష్, బందు నరేష్ పాల్గొన్నారు.

## పట్టుదలతో చదువుకోవాలి

### -మణుగూరు ఏరియా ఇంచార్జి ఎస్వోటూ జీఎం వెంకటరమణ

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28:




విద్యార్థులు పట్టు దలతో చదువుకోని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మణుగూరు ఏరియా ఇంచార్జి ఎస్వోటూ జీఎం వెంకట రమణ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి హైస్కూల్ నందు టెన్త్ క్లాస్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రమాణాల విద్యకు నిలయాలన్నారు. తొలుత విద్యార్థులకు హాల్‌టికెట్లు, పరీక్ష సమాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, హెచ్ఎం స్వరూపారాణి, కళ్యాణి, అనురాధ, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరిపాడు అంగన్‌వాడీలో చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

ములకలపల్లి, మార్చి 28:

మండల పరిధిలోని కుమ్మరిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పిల్లలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పూసుగూడెం సూపర్‌వైజర్ జ్ఞానసుందరి చిన్నారులకు చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత నివారించవచ్చని, ఆరోగ్యవంతంగా ఉండవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సవలం సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు కన్యాకుమారి, జయ, వెంకటలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ అనర్హతపై హోరెత్తిన నిరసన గళం

### -కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సంకల్ప సత్యాగ్రహ దీక్ష..
### -మోదీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుతాం
### -మాజీ జడ్పీ చైర్మన్,ఎక్స్ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర

మణుగూరు రూరల్,మార్చి 28 (ప్రభాతవార్త):



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయటాన్ని నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపులో భాగంగా డిసిసి అధ్యక్షులు పొడెం వీరయ్య ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మంగళవారం అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో సంకల్ప సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దును వ్యతిరేకిస్తూ సత్యాగ్రహ దీక్షను చేపట్టిన టిపిసిసి సభ్యులు డాక్టర్ చందా సంతోష్‌కుమార్, కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులను మాజీ జడ్పీ చైర్మన్ ఎక్స్ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్రతో ప్రజాదరణను చూసి ఓర్వలేక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాహుల్ గాంధీపై అక్రమ కేసును బనాయించడం సిగ్గుచేటని,ప్రజాస్వామ్యానికి పరాకష్ట అన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలు,అదానీ వ్యవహారంపై పార్లమెంట్ వేదికగా పదేపదే ప్రశ్నిస్తున్నందుకే రాహుల్‌పై కుట్రపూరితంగా అనర్హత వేటు రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేయడమే అని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీపై పార్లమెంట్ రద్దు తిరిగి వెనుకకు తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు,పోరాటాలు ఉద్ధృతం చేస్తామన్నారు. ఈ సత్యాగ్రహ దీక్షకు సిపిఐ,టిడిపి,వైఎస్సార్ టిపి,తుడుం దెబ్బ,రాజకీయ పార్టీలు సంఘీభావం తెలిపాయి.ఈ కార్యక్రమంలో పినపాక వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గాది కేశవరెడ్డి,ఆవుల సర్వేశ్వరరావు,ఇక్బాల్ హుస్సేన్, రామనాథం, బిక్షమయ్య, నాగమణి ,వరలక్ష్మీ, రాధ,నాగేంద్ర,పాష తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సమస్యలపై గవర్నర్‌ను కలుస్తాం

### -ఆదివాసీ సేనా జిల్లా ఉపాధ్యక్షులు వజ్జా జ్యోతిబసు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28:

ఆదివాసీ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర గవర్నర్ తమిళసైని కలువనున్నట్లు ఆదివాసీ సేనా జిల్లా ఉపాధ్యక్షులు వజ్జా జ్యోతిబసు తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరులో నిర్వహించిన ఆదివాసీ సేన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఆదివాసీ ప్రాంతాలపట్ల ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఆదివాసీల ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా అక్రమ పద్ధతిలో 11 కులాలను కలపడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఎంతో బాధాకరం అన్నారు. ఈ నెల 30న భద్రాచలం శ్రీరామనవమికి విచ్చేస్తున్న రాష్ట్ర గవర్నర్ తమిళసైను కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ముత్తయ్య, నాగరాజు, కృష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## పెద్దిపల్లిలో మంచినీటి సమస్య పరిష్కరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28:



మండలంలోని పెద్దిపల్లి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి సోలం హరిశంకర్ అన్నారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ సుమారు 50 కుటుంబాలకు చెందిన ఆదివాసీలు గ్రామంలో జీవిస్తున్నారని, తీవ్రమైన మంచినీటి సమస్య ఎదుర్కొంటున్నారన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఏర్పాటు చేసిన సోలార్ బోర్ రిపేర్‌కు రావడంతో నీళ్లు రావడంలేదన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మంచినీటి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జేబీసీసీఐ వర్తింపజేయాలి

### -ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి అనురాధ, ఎస్‌సీసీడబ్ల్యూ రాష్ట ప్రధాన కార్యదర్శి రాసుద్దీన్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28:




సింగరేణి సంస్థలో ఒక్క పర్మినెంట్ కార్మికుడి స్థానంలో ముగ్గురు కాంట్రాక్టు కార్మికులను పెట్టి కనీస వేతనాలు, చట్ట బద్ద సౌకర్యాలు కల్పించకుండా శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి అనురాధ, ఎస్‌సీసీడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ రాసుద్దీన్ అన్నారు. మణుగూరు ఏరియాలో మంగళవారం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గొప్ప చరిత్ర కలిగిన సింగరేణిలో బొగ్గు గనులు అమ్ముకోవడం సిగ్గు చేటని అన్నారు. సింగరేణి సంస్థలో 1.16 లక్షల మంది కార్మికులతో లాభాలతో నడుస్తున్న సింగరేణి కంపెనీలో నేడు 42 వేల మందిని తగ్గించి 35 వేల మంది కాంట్రాక్టు కార్మికులను వినియోగిస్తున్నారన్నారు. ఇదంతా పాలకులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిదర్శనం అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు జేబీసీసీఐ వర్తింపజేయాలని, సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. వచ్చే నెల 2న,3న తేదీల్లో కొత్తగూడెంలో నిర్వహించే భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలన్నారు. ఈ సభకు సింగరేణి, ఆర్టీసీ, భవన నిర్మాణం, నవ భారత్, కేటీపీఎస్, హెవీ వాటర్‌ప్లాంట్, అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. తొలుత మణుగూరు ఏరియాలో సోలార్ పవర్ ప్లాంట్, బంగ్లోస్ ఏరియా, దుర్గా కంపెనీ, సివిల్ డిపార్టుమెంట్ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్, కాంతారావు, శ్రీనివాసరావు, దేవేందర్, ప్రేమ్‌కుమార్, మనోజ్, చంద్రం, సత్యనారాయణ, సుబ్బారావు, వేణు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణ అవకాశం సద్వినియోగం చేసుకోండి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ, సింగరేని ప్రాంతాల్లో ఇళ్ల నిర్మించుకొని నివాసముంటున్న వారందరూ జీవో నెంబర్ 76 ప్రకారం ఇళ్ల క్రమబద్ధీకరణను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కోరారు. మంగళవారం ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, తహసిల్దార్ కృష్ణవేణి, కమీషనర్ అంకుషావలిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇండ్ల క్రమబద్ధీకరణకు ముఖ్యమంత్రి మొదటిగా అవకాశం ఇవ్వడం జరిగిందని, పూర్తి స్థాయిలో క్రమబద్ధీకరణ జరగనందున మరో విడత అవకాశం ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం 2020 ముందు నిర్మించుకొని ఇండ్లకు రిజిస్ట్రేషన్ చేసేందుకు అనుమతులు ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు ఇళ్ల క్రమబద్ధీకరణ కొరకు 3668 దరఖాస్తులు రాగా 2451 పట్టాలు ఇవ్వడం జరిగిందని 40 దరఖాస్తులను సవరణల కొరకు పంపినట్లు వెల్లడించారు. 321 దరఖాస్తులు చిన్న తప్పిదాలు వల్ల తిరస్కరించారని, 39 మంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం చలానా చెల్లించలేదని తెలిపారు. జీవో నెంబర్ 58,59 ప్రకారం ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకున్న వారికి సైతం క్రమబద్ధీకరణ చేయనున్నట్లు వెల్లడించారు. వంద గజాల వరకు ఎలాంటి రుసుము చెల్లించనవసరం లేదని, 101 గజాలు ఉన్నా కానీ మిగతా గజాలకు రుసుము చెల్లించాలని సూచించారు. ప్రస్తుతం ఒకటో వార్డులో గతంలో సుదిమళ్ల పంచాయతీ పరిధిలో ఉన్నందున క్రమబద్ధీకరణ కావని, 20 వ వార్డు సింగరేని పరిధిలో ఉన్నందున వాటిని క్రమబద్ధీకరణ అయ్యేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నూతనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇళ్ల క్రమబద్ధీకరణ కొరకు ఏప్రిల్ ఒకటి నుంచి జూన్ 30 వరకు దరఖాస్తులు చేసుకునే గడువు ఇచ్చారని, 2020 వరకు ఇంటి నిర్మాణం జరిగి పన్ను చెల్లించినట్లైతే క్రమబద్ధకరణకు అర్హులన్నారు. అంతేకాకుండా పట్టా వచ్చిన తర్వాత మృతి చెందిన వ్యక్తి వారసులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ అధికారులు, పాలకవర్గం చొరవ చూపి ప్రజలు దరఖాస్తు చేసుకునేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సంద బింధు, సయ్యద్ ఆజామ్, జేకే శ్రీనివాస్, తోట లలితశారద, కొక్కు నాగేశ్వరరావు, చీమల సుజాత, మొగిలి లక్ష్మి, కుమ్మరి రవీందర్‌లు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే కాలనీలో ఉన్న సింగరేణి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ జీవీ మోహన్‌రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులందరూ ఆరోగ్యం కాపాడుకుంటూ పదో తరగతి ఫలితాల్లో తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులందరూ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని ఆకాక్షింస్తున్నట్లు వెల్లడించారు. ఏప్రిల్ 3 నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో సింగరేణి పాఠశాలకు వంద శాతం ఉత్తీర్ణత లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు హాల్ టిక్కెట్లను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు తెలియజేస్తూ వారికి పరీక్షలకు అవసరమయ్యే స్టేషనరీ, మెటీరియల్స్ బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో పదో తరగతికి బోధించిన ఉపాధ్యాయులు పీవీ నరసమ్మ, బొద్దుల శ్రీనివాసరావు, పి.సురేష్, స్టాఫ్ సెక్రటరీ డి.మేరి, పీఎస్ హెచ్ఎం సుదాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో కాంగ్రెస్ సంకల్ప సత్యాగ్రహ దీక్ష



**ఇల్లెందు, ప్రభాతవార్త :** అఖిల భారత కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్లో సంకల్ప సత్యాగ్రహ దీక్షను మంగళవారం నిర్వహజంచారు. వయనాడ్ పార్లమెంటు సభ్యుడు రాహూల్‌గాంధీపై పార్లమెంట్ సభ్యత్వం అనర్హత వేటుకు నిరసనగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంకల్ప సత్యాగ్రహ దీక్షలో కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డితో కలిసిన నియోజకవర్గ నాయకుడు చీమల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి మార్గదర్శకంగా నిలిచి దేశం కోసం ప్రాణ త్యాగం చేసినటువంటి కుటుంబం 140 కోట్ల ప్రజా గొంతుక అయిన రాహూల్ గాంధీపై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా భావించాలన్నారు. సంకల్ప సత్యాగ్రహ దీక్షలో కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ ఏ,బీ బ్లాక్ అధ్యక్షులు జలీల్, తాడెం స్రామాట్, మండల, పట్టణ అధ్యక్షులు పులి సైదులు, దొడ్డా డానియల్, బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్‌రావు, నాయకులు భూక్యా దళ్‌సింగ్‌నాయక్, అరెం పాపారావు, గింజల నర్సిరెడ్డి, దనియాకుల రామారావు, కంబాల మునలయ్య, భూక్యా దేవానాయక్, ఎట్టి హరికృష్ణ, సుదర్శన్‌కోరి, ఐఎన్‌టీయూసీ నాయకుడు లింగాల జగన్నాథం, ఇల్లెందు పట్టణం, ఇల్లెందు మండలం, టేకులపల్లి, కామేపల్లి, బయ్యారం, గార్ల మండలాలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే తల్లిబిడ్డ క్షేమం





**కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:** ప్రతి రోజు ఆహారంలో ఆకుకూరలను గర్భిణీలు, బాలింతలు, తల్లులు, దంపతులు విధిగా తీసుకోవాలని సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్, కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, అంగన్‌వాడి టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ కోరారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా కామేపల్లి హరిజనవాడ అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం మిల్లెట్స్‌పై అవగాహన కల్పించారు. పోషకాహార ఆహారపదార్థాలతో ఎగ్జిబిషన్ నిర్వహించారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, ఐసిడిఎస్ సేవలపై కామేపల్లి ప్రాజెక్టు అధికారి నారపరాజు దయామణి, సూపర్‌వైజర్ వి.లలితమ్మ సారధ్యంలో అంగన్‌వాడి టీచర్ ఉపేంద్రమ్మ ఆధ్వర్యంలో అవగాహన, ప్రతిజ్ఞ, చేతులు పరిశుభ్రత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే తల్లిబిడ్డ క్షేమం అన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారంతో రక్తహీనతను నివారించవచ్చునన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం వలన వారితో పాటుగా పుట్టబోయే బిడ్డకూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పౌష్టికాహారం లోపం లేని పిల్లలను తయారు చేయడం కోసం ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు ఎల్లబత్తిని కళ్యాణి, ఎన్నమాల సునీత, ముప్పాల మానస, తల్లులు మాలపోలు మరియమ్మ, గండమాల స్వప్న, మంచాల వందన, మందా భవాణి, నీలం ప్రియాంక, మార్కపూడి కుమారి, ఇలవరపు నిరీష, ఏనూటి ఆనంది, ఏనూటి విక్కి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా టేకులతండా, గోపాలపురం, పెద్దలచ్చతండా అంగన్‌వాడి కేంద్రాల్లో కూడా పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వి.లలితమ్మ అంగన్‌వాడి టీచర్లు వై.జ్ఞానమ్మ, ఏ.నిర్మల తదితరులు పాల్గొన్నారు.




## పిహెచ్‌సిని 24 గంటల వైద్యశాలగా ఏర్పాటు చేయాలి



**కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:** 12 గంటలు మాత్రమే పనిచేస్తున్న కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను 24 గంటల వైద్యశాలగా సత్వరమే ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీనునాయక్, మండల పార్టీ అధ్యక్షులు జర్పల రామారావు ఖమ్మం ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తాకు మంగళవారం విన్నవించారు. పిహెచ్‌సి తనిఖీకి విచ్చేసిన ట్రైనీ కలెక్టర్‌ను వారు కలిసి ఈ మేరకు విన్నవించారు. ఏజెన్సీ ప్రాంతంలోని వైద్యశాల కేవలం 12 గంటలుమాత్రమే పనిచేస్తుండటంతో ప్రజలు, ముఖ్యంగా రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. డాక్టర్లు, సిబ్బంది పనితీరు ఆశాజనకంగా ఉందని తెలిపారు. వైద్యశాలలో సాధారణ కాన్పులు కూడా ఎక్కువగానే జరుగుతున్నాయని తెలిపారు. 108 వాహనం మరమ్మత్తులకు గురై 35 రోజులు కావస్తుండంతో మండల ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందడం లేదని వాపోయారు. ఈ నేపధ్యంలో సత్వరమే 108 వాహనంకు మరమ్మత్తు పనులను పూర్తి చేయించి నిలిచిపోయినఅత్యవసర వైద్యసేవలు పునరుద్ధరించి ప్రజలు, రోగుల ప్రాణాలను కాపాడాలని కోరారు. లేని యెడల ప్రభుత్వం 108 నూతన వాహనంను మండలంకు కేటాయించాలని కోరారు. లేని యెడల ఆందోళన చేస్తామన్నారు. దీంతో ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలను చేపట్టడం జరుగుతుందని ట్రైనీ కలెక్టర్ అన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్, డివైడర్‌ను ఢీకొన్న వ్యాన్



**వైరా, మార్చి 28, ప్రభాతవార్త:** స్థానిక కోదండ రామాలయం సమీపంలో మంగళవారం ఉదయం అతివేగంగా వస్తున్న డిసిఎం వ్యాన్ అదుపుతప్పి అక్కడున్న ట్రాఫిక్ సిగ్నల్ బూత్‌ను ఢీకొట్టి డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. తల్లాడ వైపు నుండి ఖమ్మం వెళుతున్న డిసిఎం వ్యాన్ ట్రాఫిక్ సిగ్నల్ బూత్‌ను ఢీకొట్టి ఆగకుండా ఎదురుగా వెళ్లి డివైడర్‌ను ఢీకొట్టింది. ఆ సమయంలో ఇతర వాహనాలు, ప్రజలు ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. వైరా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన వ్యాన్, ట్రాఫిక్ సిగ్నల్ బూత్‌ను తీసివేసి ట్రాఫిక్‌ను పున:రుద్ధరించారు. ఈ ప్రమాదంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్దులకు పరీక్షా ప్యాడ్‌లు అందజేత



**కారేపల్లి, ప్రబాతవార్త, మార్చి 28** సింగరేణి మండలం పేరుపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం జ్యోతిర్మయి ఫౌండేషన్ సహకారంతో పదవ తరగతి విద్యార్దులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులను అందజేసారు విద్యార్దులకు పరీక్షలలో ఉన్నత శ్రేణిలో పాస్‌కావాలని ఫౌండేషన్ సభ్యులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బోళ్ల రమేష్, బానోతు వీరభద్రు, చంద్రయ్య, హరికృష్ణ, బానోతురమేష్, వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధా యయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లానింగ్‌లేని పనులతో ప్రభుత్వ ధనం వృధా

## ప్రజలకు అక్కరకు రాని కాంట్రాక్టుల పనులు



దమ్మపేట రూరల్ ,మార్చి28 ప్రభాతవార్త :

అభివృద్ధి పనులు చేస్తున్నాముకదా అని అవి ప్రజలకు నిరుపయోగంగా ఉంటే అక్కరకు రాని సొమ్ము మట్టిపాలు అవుతుందనే సామెతలా ఉంది ఇక్కడ కొందరి సిసిరోడ్ల కాంట్రాక్టు పనుల వ్యవస్థ. నాలుగురోడ్ల కలయిక వద్ద భవిష్యత్ లో వచ్చే వరదముంపునుండి ప్రజలకు రక్షణ ఇవ్వాల్సి ఉందికదా. కనీసం ఆలోచన లేకుండా తమ పనులు తనకు ఐతే చాలనుకునే కాంట్రాక్టర్లు, అభివృద్ధి కనిపిస్తుందా లేదా అనుకునే ప్రజా ప్రతినిధులు కొందరు. జంగం వెళ్ళాక ఏవో మొరుగుతాయనట్లు , పనులన్నీ అయ్యాక ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థలేదు, ఇలా చేయాల్సింది.అలా ఎందుకు చేశారంటూ స్థానికులు కొందరు వృదా చర్చలు చేస్తున్నారే తప్ప , పనులు జరిగే సమయంలో నిక్కచ్చిగా మాకు ఇది కావాలి, ఇలా కావాలి అని నిలదీయగల సత్తా ఉన్న పౌరులే ఈ పట్టణంలో కరువయ్యారు. ఇంతకీ విషయానికి వస్తే పట్టణంలో ప్రతి రోడ్డు సిసిరోడ్డు కావాలనే సంకల్పంతో స్థానిక శాసనసభ్యుల ద్వారా కొందరు ప్రజా ప్రతినిధులు సిసిరోడ్లను మంజూరు చేయించి వివిద రోడ్లలో పోస్తున్నారు సరే. అవి ఏమేరకు ఉపయోగంలోకి వస్తున్నాయి అనే విషయాలను ప్రక్కకు పెడుతున్నారనే ఆరోపణలు పట్టణంలో విస్తారంగా వినిపిస్తున్నాయి. చేసిన పనినే మళ్ళీ మళ్ళీ చేస్తూ ప్రభుత్వ ధనాన్ని వృధా చేస్తున్నారని విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. మల్కారం రహదారి లో సిసి రోడ్డు నిర్మాణ పనులు జరిగి దాదాపుగా నాలుగు సంవత్సరాలు మించిపోయింది. దానికి ఇంతవరకు సైడ్ డ్రైనేజి నిర్మాణాలు లేవు, అలాగే ఈ రోడ్డుకు అనుబందంగా సాయిబాబా గుడి బజారుకు సిసిరోడ్డు వేశారు. ఈ రోడ్డుకి, మల్కారం రోడ్డుకి మధ్యలో డ్రైనేజి నీరు పోవడానికి ఏర్పాటు చేయాల్సిన తూరలను వేయకుండానే రోడ్డుపోశారు.

**తూరలు వేయాలంటే అధనపు ఖర్చు:**

రోడ్ల కూడలిలో మురుగునీరు పోయేందుకు తూరలను ఏర్పాటు చేస్తే భవిష్యత్‌లో ఎటువంటి వృదాఖర్చులు ఉండవని స్థానికులు అభిప్రాయపడుతున్నప్పటికి వారి మాటలను పట్టించుకునే వారు కరువయ్యారు. గతంలో కంభంపాటి నాగేశ్వరరావు ఇంటి మలుపువద్ద ఇదే సమస్య ఉత్పన్నమైంది. ఎంతమంది చెప్పినా వినకుండా రోడ్డు పోశారు. అంతకు ముందు పంచాయితీ నుండి అనేకమార్లు అక్కడ పనులు చేశారు. అంతా వృధా అయ్యింది. చివరకు సిసిరోడ్డు పోసేముదు పకడ్బందీగా చేయాల్సిందేనని స్థానికులు పట్టుబట్టడంతో సిసిరోడ్డు వేయకుండా ఆపి , ఆ తర్వాత అక్కడ చిన్నపాటి సప్టాకట్టి ,దానిలో వరలు పెట్టి మరీ సిసి పోశారు. ఇప్పుడు దానివైపు కన్నెత్తికూడా చూడాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం గాందీబొమ్మ సెంటర్ కూడలి వద్ద కూడా ఇదే పరిస్థితి దాపురించింది. రోడ్డునుండి వృధానీరు పోయేలాగా ఏర్పాట్లు చేయకుండానే సిసిరోడ్లు పోసి కాంట్రాక్టర్ తనపని దులుపుకున్నారు. తర్వాత అయ్యే ఖర్చులకు భాద్యత ఎవరనేది స్థానికులు చర్చించుకుంటున్నారు.

## హాత్‌సేహాత్ జోడో అభియాన్ యాత్ర



దమ్మపేట, ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర నిర్వహించారు. టిపిసిసి మెంబర్ సున్నం నాగమణి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రతీషాప్‌కు తిరిగి రాహుల్‌గాంధీ సందేశాన్ని కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, చిన్నశెట్టి చిట్టిబాబు, పొదిలి జ్యోతి, చీకటి శ్రీనివాసరావు, ఏసుమణి, కూకలకుంట నాగబాబు, షుకూర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిబండలో వీరవెంకయ్య 31వ వర్ధంతి

దమ్మపేట, మార్చి 28 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముప్పిబండ గ్రామంలో సిపిఎం పార్టీ నాయకుడు అమరజీవి కామ్రేడ్ రావి వీరవెంకయ్య 31వ వర్ధంతి సభ మంగళవారం దొడ్డా లక్ష్మినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. రావి స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను జిల్లా నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య ఆవిష్కరించారు. రావి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రావి వీరవెంకయ్య పార్టీకి చేసిన సేవలు, ప్రజా సమస్యలపై ఆయన పోరాటాల గురించి పుల్లయ్య వివరించారు. ఈ కార యక్రమంలో కొలికపోగు శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు, జగపతి, రాంప్రసాద్, చిట్యారావు, మేష్, కృష్ణయ్య, మూడి రమేష్ పాల్గొన్నారు.



## చిరుధాన్యాలే శ్రేష్ఠం - గంగాజలం



అన్నపురెడ్డిపల్లి, మార్చి 28, ప్రభాతవార్త

గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని, పోషక విలువలుఅధికంగా చిరుధాన్యాలలో ఉన్నాయని ఐసిడియస్ సూపర్‌వైజర్ గంగాజలం అన్నారు. భాస్కరాపురం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, తల్లులకు,బాలింతలకు చిరుధాన్యాలు, వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవలం రాణి,వార్డు మెంబర్‌లు, అశాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కొబ్బరి ఉత్పత్తి దారుల సమావేశం




అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అచ్యుతాపురంలోని ఓ రైతు కొబ్బరి సాగు క్షేత్రంలో కొబ్బరి ఉత్పత్తి దారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ కొబ్బరి ఉత్పత్తి దారుల సంఘం ముఖ్య అతిధులు, కొబ్బరి అభివృద్ధి మండల రాష్ట్ర కేంద్ర అధికారి ఎం కిరణ్ కుమార్, ఉద్యాన నియోజకవర్గ అధికారి సందీప్‌లు పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు కె పుల్లయ్య, టి ప్రసాద్, ఆదినారాయణ, శివకుమార్, నాగేశ్వరావు, రాంబాబు, రవి, చెన్నారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

దొంతికుంట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు, భర్తలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. మంగళవారం తల్లిదండ్రులకు రాగిజావ తయారు చేసి చూపించారు. సిడిపిఓ రోజారాణి మాట్లాడుతూ చిరుధాన్యాల్లో అత్యంత విలువైన పోషకాలు కలిగి ఉంటాయని కావున ప్రతీ ఒక్కరూ చిరుధాన్యాలను తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె విజయలక్ష్మి, సౌజన్య, పద్మావతి, వరలక్ష్మి, సిహెచ్‌ఓ సింధు, అంగన్‌వాడీ టీచర్ నాగేశ్వరమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట




## దివ్యాంగులకు బస్‌పాస్‌మేళా



దమ్మపేట రూరల్ ,మార్చి28 ప్రభాతవార్త :

దివ్యాంగులు టిఎస్‌ఆర్టీసి వారు అందించే బస్‌పాస్‌లను సద్వినియోగం చేస్తుకొని సుఖమైన ప్రయాణం సాగించాలని జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో జరిగిన దివ్యాంగుల బస్‌పాస్ మేళా కార్యక్రమాన్ని ప్రారంబించారు. అర్హులైన వారినుండి దరఖాస్తులను స్వీకరించి వెంటనే బస్‌పాస్‌లు మంజూరు చేశారు. సత్తుపల్లి ఆర్టీసిబస్‌డిపో నుండి అందిస్తున్న ఇట్టిసేవలపై పలువురు ప్రజాప్రతినిధులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ యంపిపి దారామల్లిఖార్జునరావు, ఉపసర్పంచ్ దారా యుగంధర్ ,కంభంపాటి విశ్వేశ్వరరావు, అబ్దుల్‌పాషా, స్థానికులు రామిశెట్టి పుల్లారావు తదితరులు ఉన్నారు.

## జిసిసి ఆదాయశాతాన్ని వృద్ధిచేయండి

దమ్మపేట రూరల్ ,మార్చి28 ప్రభాతవార్త :



గిరిజన కార్పొరేషన్ సొసైటీ ఆదాయాన్ని వృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భద్రాచలం డివిజనల్ మేనేజర్ ఎన్.విజయ్‌కుమార్ కోరారు. మంగళవారం స్థానిక జిసిసి కార్యాలయంలో జరిగిన సర్వసభ్యసమావేశానికి ఆయన ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిసిసిల ధ్వారా గతంలో వచ్చిన ఆదాయం కంటే ఈ మధ్య కాలంలో బాగా తగ్గిపోయిందని అన్నారు. నిత్యవసరాలను కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచి నట్లైతే మంచి ఆర్థికాభివృద్ధి సాధించవచ్చాన్నారు. ముఖ్యంగా జిసిసి కార్యాలయాలలో ఏర్పాటు చేసిన గిరిజన పెట్రోలు బంక్‌ల నుండి ఎక్కువుగా తలసరి ఆదాయం వచ్చేలా కృషి చేయాలన్నారు. అటవీ ఉత్పత్తులను గిరిజనులనుండి సేకరించి వాటిని తిరిగి విక్రయించాలన్నారు. అడవులు ఈ ప్రాంతంలో క్రమేఫి తగ్గిన కారణంగా గిరిజనులనుండి ఏవిధమైన ఉత్పత్తులను ఐనా కొనుగోలు చేయాలన్నారు. జిసిసిలో ఉన్న గిరిజన మహిళలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జిసిసి మేనేజర్ ఎస్.నర్సింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ

అన్నపురెడ్డిపల్లి, మార్చి 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థినిలకు కొత్తగూడెం ఫ్రెండ్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 8 రకాల వస్తువులతో కూడిన కిట్లను మంగళవారం నిర్వాహకులుశ్రీకాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న యస్.ఐ షాహిన మాట్లాడుతూవిద్యార్థులు ఒత్తిడులకు లోనవకుండా ఇష్టంతో చదవాలని, మంచి మార్కులు సాధి ంచి చదువుకున్న పాఠశాలకుమంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఫ్రెండ్స్ ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ గత 4 సం॥లుగావిద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేస్తున్నామని, అంతే కాకుండా తమ ఫౌండేషన్ ద్వారా రక్త దానాలు,ఆహారం పంపిణీ, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రత్యేకాధికారి కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్చి కూలీల ట్రాక్టర్ బోల్తా-25 మందికి గాయాలు

## -ముగ్గురి పరిస్థితి విషమం

## -ఖమ్మం తరలింపు

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 28

సింగరేణి మండలం బాగ్యనగర్‌తండా సమీపంలో మంగళవారం సాయంత్రం మిర్చికూలీలను తీసుకెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో 25మందికి గాయాలు కాగా అందులో ఆరుగురికి తీవ్రంగా ఉండటంతో ఖమ్మం తరలించారు. స్థానికులు తెలిపిన









వివరాల ప్రకారం భాగ్యనగర్ తండాకు చెందిన జర్పుల నరేష్ తన మిర్చితోటలో మిర్చి వేరేందుకు మంగళవారం కూలీలను తీసుకెళ్లాడు. మిర్చిపంటతో కూలీలను తీసుకుని ఇంటికి వస్తున్న క్రమంలో పోలంపల్లి చెరువు వద్ద ట్రాక్టర్ బోల్తా పడింది. స్తానికుల కథనం ప్రకారం రహదారి మార్గంలో వస్తున్న ట్రాక్టర్ ఒకవైపుకు ఒరిగిపోవడంతో ప్రమాదం జరిగినట్లుగా బావిస్తున్నారు. ఈ క్రమంలో 25 మందికి పైగా కూలీలకు తీ వ్ర గాయాలుకాగా సమీపంలో గల ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలపాలైన ఇల్లందుకు చెందిన భూక్యా లావణ్య, గుగులోతు యశోద, తేజావత్ లలిత, భూక్యా విజయ, నాగమ్మలను ఖమ్మం తరలించారు. కాగా స్వల్ప గాయాలైన వ్యక్తులను ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, మర్సకట్ల రోశయ్య, రాంకిషోర్‌నాయక్, గుగులోతు హోరులు క్షతగాత్రులను ఆసుపత్రిలో పరామర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు దారావత్ భద్రునాయక్ తదితరులు పరామర్శించారు.




## 3న మాణిక్యారంలో ఆత్మీయ సమ్మేళనం

కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 28



మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏప్రియల్ 3న ఆత్మీయ సమ్మేళనం మాణిక్యారంలో నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రదాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్‌లు తెలిపారు. మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మాణిక్యారం, ఎర్రబోడు, మొట్లగూడెం, కోమట్ల గూడెం, కొమ్ముగూడెం, సీతారాంపురం,చినమడెం పల్లి, వెంకటియాతండా, గాదెపాడు, గిద్దవారిగూడెం పంచాయతీలకు సంబందించిన సర్పంచ్‌లు, పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు హాజరు కావాలని తెలిపారు. పంచాయతీలలో చేయాల్సిన పనులకు సంబందించి ప్రధానంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో సమీక్ష ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఏతోపాటు జిల్లా అధ్యక్షులు ,నియోజకవర్గ ఇంచార్జి హాజరవుతారని చెప్పారు.

## బ్రహ్మోత్సవాల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 28

కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోగల విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ స్వామి వార్షిక బ్రహ్మోత్సవ ప్రచార ప్లెక్సీని మంగళవారం ఆలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆలయ ప్రధాన పూజారి గుండు రామచంద్రమూర్తి మాట్లాడుతూ ఆలయ నిర్మాణం 60 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్బంగా ఏప్రియల్ 13 నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 13న మామిడితోరణంతో ఆహ్వానం, 14న పుణ్యాహవాచనం, అభిషేకాలు, కుంకుమపూజ, 15న మండప పూజలు, విశేష హోమాలు, పూర్ణాహుతి, అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సురేందర్ మణియార్,చిన్ని శ్రీనివాసరావు, యర్రా నరసింహారావు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, భీమవరు సూర్యప్రకాష్, అరకాల బాలకిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లెనపాడులో చిరు ధాన్యాలపై అవగాహన

వైరా, మార్చి28,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గొల్లెనపాడు గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు పిల్లల తల్లులకు చిరు ధాన్యాలపై స్థానిక సర్పంచ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్ బీజాన్‌బీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులకు గర్భిణీలకు చిరు ధాన్యాలు వాడకం, అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించి పోషణ పక్వాడ ప్రతిజ్ఞనను విద్యార్థులతో చేయించారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ కంచర్ల



మరియమ్మ మాట్లాడుతూ చిరు ధాన్యాల వాడకం వలన మనిషికి కావాల్సిన పోషకాలను అందుతాయని, చిరు ధాన్యాల్లో కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా ఆకుకూరల్లో కూడా కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉంటుందని, ప్రతిరోజు భోజనంలో చిరు ధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు ఉండేలాగా చూసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింద న్నారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో పిల్లలకు హెచ్‌బీ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వసంతకుమారి, కృష్ణకుమారి, ఆశాలు, పిల్లల తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు వినతిపత్రం

వైరా, మార్చి28,ప్రభాతవార్త:

వైరా రింగు రోడ్డును విస్తరించి ప్రమాదాలు నివారించాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఖమ్మం నుండి రాజమండ్రి వెళ్ళు జాతీయ రహదారి మధిర క్రాస్ రోడ్డులో గల రింగు రోడ్డు దగ్గర వాహనదారులకు సరైన సిగ్నల్ లేక తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ నెల24వ తేదీన రింగు రోడ్డులో స్కూటీపై వెళుతున్న భార్యభర్తలు ప్రమాదవశాత్తు మరణించారని, అలాగే గత ఆరు నెలల క్రితం రింగు రోడ్డు సెంటర్‌లో ఉన్న పెద్ద కరెంటు పోలుకు ఒక లారీ తగిలి విరిగిపోయిందని అన్నారు. అలాగే అటు మధిర ఇటు ఖమ్మం రాజమండ్రి వెళ్ళు బాటసారిలు వివిధ ప్రమాదాలకు గురికావాల్సిన వస్తువు ఉందని, వెంటనే స్థానిక రింగు రోడ్డు సెంటర్ నందు సిగ్నల్, రింగును ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా కాపాడాలని సిపిఐ వైరా మండల సమితి డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్ర బాబు, సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, పట్టణ కార్యదర్శి పట్టపల్లి రాఘవరావు, ఏఐటియుసి మండల



కార్యదర్శి గారపాటి అశోక్, దొబ్బల కృష్ణయ్య, బండారుపల్లి ముత్తయ్య, మూటకొండ తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న కారేపల్లి పోలీసులు



కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 28

సింగరేణి మండలం పేరుపల్లికి చెందిన ఆదివాసీ మహిళా కూలీ ఏనుగు గౌరమ్మ మనుమరాలు వేదశ్రీ 6 నెలల పసిపాప తల్లి చనిపోవడంతో ఆమెకు తల్లిపాల కొరత ఏర్పడి ఇబ్బందికరంగా మారింది. రెక్కాడితే గాని డొక్కాడని కూలీ కుటుంబం పాలపొడి డబ్బాలు పొందటానికి పడుతున్న ఇబ్బందులను కారేపల్లి ఎస్ఐ పి రామారావు దృష్టికి వచ్చింది. దీంతో మంగళవారం రూ. 4వేల వ్యయంతో 10 పాలపొడి డబ్బాలను ఆమెకు అందజేసారు. ఈ కార్య క్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, మండల వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, పేరుపల్లి సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ బుడిగె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో కాంగ్రేస్ సంకల్ప సత్యాగ్రహ దీక్ష

వైరా, మార్చి28,ప్రభాతవార్త:

ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధిపై లోక్‌సభ అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ మంగళవారం వైరా రింగు రోడ్డు వద్ద కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో సంకల్ప సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ దీక్షా శిబిరంలో జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారాన్ని ఉపయోగించుకుంటూ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటుందని, న్యాయ వ్యవస్థను సైతం వాడుకుంటూ రాహుల్‌గాంధి మీద అనర్హత వేటు వేశారని, రాజీవ్‌గాందిపై



జెడ్జీ ఎలాంటి చర్యలు లేకుండా తీర్పు వచ్చే సమయంలో కేసు వేసిన వ్యక్తే సుప్రీంకోర్టులో ఆ కేసు కోసం స్టే తీసుకొచ్చి అక్కడున్న జడ్జీని బదిలీ చేసి మరో జడ్జ్ ద్వారా జైలుశిక్ష వేయించడం దుర్మార్గమని అన్నారు. అనంతరం రింగు రోడ్డు వద్ద కాంగ్రేస్ శ్రేణులు కాగడాల




ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలోతు రాందాస్‌నాయక్, శీలం వెంకటనర్సి రెడ్డి, వడ్డె నారాయణరావు, దాసరి దానియేలు, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, ఐదు మండలాల కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

# ముందుకు సాగని ఇంటిగ్రేటెడ్ ' వెజ్ - నాన్ వెజ్ ' పనులు

**-టెండర్ షడ్యూల్ పూర్తి కావొచ్చినా సాగని పనులు -ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం... గుత్తేదారుదే రాజ్యం**

**వీధి వ్యాపారులు ఆశలు నెరవేరేదెప్పుడు ?**

*సత్తుపల్లి,మార్చి 28, ప్రభాతవార్త:*

దినదినాభివృద్ధి చెందుతున్న సత్తుపల్లి పట్టణంలో అదే స్థాయిలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు తీవ్రంగా ఉంటుంది. పట్టణంలో ప్రధాన రహదారికి రెండు వైపులా వేంసూరు రోడ్డుకు వెళ్లే రహదారికి ఇరువైపులా చిరు దుకాణదారులు పండ్లు, కూరగాయలు, పూలు తదితర వ్యాపారాలు చేసుకొని జీవిస్తున్నారు. ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారుల దుకాణాల ప్రభావం మూలంగా ట్రాఫిక్ సమస్య నెలకొని ఉందని, వీరందరూ సామూహికంగా ఒకే ప్రదేశంలో వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కృషితో మున్సిపల్ కార్యాలయంలో సమీపంలో రూ. 4. 50 కోట్ల అంచనా వ్యయంతో ఏడాది క్రితం ఇంటిగ్రేటెట్ వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సామూహిక మార్కెట్ సముదాయం ఎప్పుడో పూర్తి కావాల్సి ఉండగా ఈ నిర్మాణాలను పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కేద్రమైన ఖమ్మంకే పరిమితమవడం, ఎప్పుడో చుట్టపు చూపులా వచ్చి వెళ్లడంతో ఈ మార్కెట్



పనులు ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న తీరుగా నిర్మాణాలు జరుగుతున్నాయని చిరు వ్యాపారులు పట్టణ ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. ఈ వెజ్, నాన్ వె జ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తయితే రహదారులకు ఇరువైపులా వ్యాపారాలు కొనసాగించుకోవడం మూలంగా పట్టణంలో కొంత మేర ట్రాఫిక్ సమస్య తీరనుంది. వినియోగదారుడు సైతం వారికి కావాల్సిన వస్తువులు, కూరగాయలు, నాన్ వెజ్ అన్ని రకాలు ఉపయోగకరంగా ఉంటుంది.

**ఫిల్లర్స్ తోనే దర్శనమిస్తున్న మార్కెట్ :**

అన్ని వర్గాల ప్రజల యొక్క శ్రేయస్సు కోసం నిర్మిస్తున్న ఈ సామూహిక మార్కెట్ రెండు ఫ్లోర్లతో నిర్మించాల్సి ఉండగా, పిల్లర్స్ కే పరిమితమై చూపరులకు దర్శనమిస్తున్నాయని, ఈ నిర్మాణాలు ఎప్పటికి పూర్తవుతాయో మా ఆశలు ఎప్పుడు నెరవేరుతాయోనని చిరువ్యాపారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ పూర్తి స్థాయిలో విఫలమవడం, గుత్తేదారు ఇష్టానురీతిగా ఈ నిర్మాణాలు చేపట్టడం మూలంగా ఆగుతూ .. ముందుకు వెళుతూ నిర్మాణాలలో తీవ్ర జాప్యం జరుగుతుందని పట్టణ ప్రజలు, చిరు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. గుత్తేదారు టెండర్ షెడ్యూల్ కాల పరిమితి సైతం పూర్తి కావొస్తున్నా ఈ నిర్మాణాల తీరు ఎక్కడ వేసిన గొంగలి అక్కడ అన్న చందగా విమర్శలు లేక పోలేదు. ఈ మార్కెట్ పూర్తయితే కింద భాగంలో 100 స్టాల్స్ , నాన్ వెజ్‌కు 50 స్టాల్స్ తో ఈ వ్యాపారాలు చేసుకునే విదంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికైనా ఈ నిర్మాణాల తీరుపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సకాలంలో నిర్మిం చిఆదుకోవాలని చిరువ్యాపారులు కోరుతు న్నారు.

**కమిషనర్:** ఈ మార్కెట్ నిర్మాణాల జాప్యంపై మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత దృష్టికి ప్రభాత వార్త తీసుకెళ్లగా పరిశీలించి టెండర్ షెడ్యూల్డ్ కాలపరిమితి పూర్తయితే గుత్తేదారుకు నోటీసులు ఇస్తామని ఆమె చెప్పారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు నప్రజా స్వామ్యానికే గొడ్డలి పెట్టు

## సంకల్ప సత్యాగ్రహ దీక్షలో మాజి మంత్రి సంభాని

*సత్తుపల్లి,మార్చి 28, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని బీజేపి ప్రభుత్వం రద్దు చేయడాన్ని ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు లాంటిదని ఏసిసిసి సభ్యులు, టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజి మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని బీఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆంబేద్కర్ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంకల్ప సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరై నాడు బ్రిటీష్ వాళ్ల చెర నుంచి దేవ స్వాతంత్రం కొరకు తాను ఇచ్చిన



మాటకు తాను నమ్మే సిద్దాంతం కోసం భగత్ సింగ్ ఏ విధంగా పట్టుబడి ప్రాణాలు అర్పించాడో నేడు నాహుల్ గాంధీ కూడా ఈ మతతత్వ బీజేపీ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు కంకణ బద్దుడై ఉన్నారని దేశం కోసం మళ్లీ జన్మించినా అభినవ భగత్ సింగ్ అని సంభాని కొనియాడారు. దేశ ప్రజలకు రాహుల్ గాంధీ దిక్సూచిలా కనిపిస్తూన్నారని కేంద్రం రాహుల్ గాంధీపై ఎన్నికుట్రలు చేసినా ప్రజలందరూ రాహుల్ గాంధీకి అండగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ మరియు మండల అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్ రాజు, శివ వేణు, ఐఎన్‌టియుసి సెంట్రల్ నాయకులు కొత్తా సీతారాములు, పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర జెడ్పిటీసిల సంఘం అధ్యక్షులు తెల్లం శ్రీనివాస్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కృష్ణకుమారి, దొందు సరోజిని మరియు కుమారి, వేంసూరు మరియు పెనుబల్లి మండల పార్టీల అధ్యక్షులు కె.చంద్రశేఖర్‌రెడ్డి, చెలికాని రాజబాబు, దేవుళ్ల పెద్దిరాజు,అన్ని మంలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నాగూర్‌భీ కుటుంబానికి పి.ఎస్.ఆర్.ట్రస్ట్ చేయూత

## పదవతరగతి విద్యార్థులకు పరీక్షల సమాగ్రి పంపిణీ

*సత్తుపల్లి,మార్చి 28, ప్రభాతవార్త:*

పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో నివశిస్తున్నటువంటి నాగూర్‌భీ కుటుంబానికి "పరిశ సీతారత్నం" చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య రూ. 10 వేల విలువగల గ్రైండర్‌ను హైస్కూల్ ఆవరణలో మంగళవారం అందజేశారు. ఎన్టీఆర్ నగర్ హైస్కూల్‌లో పిఎస్ఆర్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు



సరోజిని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్లయ్య మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎస్ఎస్‌సి వార్షికోత్సవ పరీక్షలలో ఖమ్మం జిల్లాస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను నియోజకవర్గ స్థాయిలో ఎంపిక చేసి జిల్లా కేంద్రమైన ఖమ్మంలో బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పది పరీక్షలు రాయనున్న విద్యార్థులకు రూ.5 వేలు విలువైనటువంటి పరీక్ష ప్యాడ్‌లు,ఇతర సామాగ్రితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎంసీ చైర్ పర్సన్ జాన్‌భీ, మున్సిపల్ కౌన్సిలర్ చాంద్‌పాషా, టి. ప్రకాష్‌రావు, ఎస్‌కె. జాని,పాఠశాల ఉపాధ్యాయులు దయాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవి కుమార్‌రెడ్డి, రాంబాబు, రాహుల్, అలీం, ఒకర్వాన, ట్రస్టు సభ్యులు మధుసుధన్‌రాజు, పూర్ణచంద్రరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణపై సమీక్ష సమావేశం

*కల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త*

2013వ సంవత్సరంలో 34 ఎకరాల 29 కుంటలు సింగరేణి సంస్థ వారు భూసేకరణలో భాగంగా సత్తుపల్లి మండలం, కొమ్మేపల్లి గ్రామానికి చెందిన వారికి గృహ నిర్మాణం 50 మందికి నిర్మించేందుకు సత్తుపల్లి పట్టణం అయ్యగారిపేటలో ఇచ్చారు. ఇళ్ళు నిర్మించుకోకపోయినా గత నాలుగు సంవత్సరాల నుండి తమకు రైతుబంధు రాలేదని మేము నష్టపోయామని, నష్టపరిహారాన్ని ఇప్పించాలని ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణను మంగళవారం సమీక్షా సమావేశంలో కోరారు. ఈ



కార్యక్రమంలో జిల్లా భూసేకరణ అధికారి దశరద్, సింగరేణి అధికారులు, కొమ్మేపల్లి భూ నిర్వాసితులు పాల్గొన్నారు.




## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి,మార్చి 28, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని కృషి బైపాస్ రోడ్డులో నివాశముంటున్న రిటైర్డ్ రేంజ్ ఆఫీసర్ కృష్ణదాస్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హైదరాబాదు నుంచి ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా పెనుబల్లిమండలం, పాత కారాయిగూడెం గ్రామ సర్పంచ్ చీకటి చిట్టెమ్మ, మోహన్‌రావు కుమారుడు చీకటి మురళీ గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఫోన్ ద్వారా పరామర్శించారు. గార్లపాటి కృష్ణ దాస్ మృతి పట్ల రిటైర్డు ఉద్యోగులు చెంచిరెడ్డి, కేశవరెడ్డి,మధుసుధన్‌రాజు, గార్లపాటి రామకృష్ణ, ప్రకాషరావు తదితరులు కృష్ణదాస్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## అనారోగ్యంతో ఒకరు , గుండెపోటుతో మరొకరు మృతి

*కల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త*



కల్లూరు పట్టణ పరిధిలోని కప్పలబంధం రోడ్డుకు చెందిన పాలంకి సీతారామిరెడ్డి (87) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. అలాగే మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామానికి చెందిన లింగపోగు చిన్న అప్పయ్య (57) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. వేరు వేరు సందర్భాల్లో విషయం చరవాణి ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సీతారామిరెడ్డి, లింగపోగు చిన్న అప్పయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రై.స.స. మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఎఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, కొర్లగూడెం సొసైటి చైర్మన్ కీసర వెంకటేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్‌లతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పిచ్చి కుక్క కాటుకు గురైన బాలిక

*కల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త*



కల్లూరు పట్టణానికి చెందిన నాలుగు సంవత్సరాల శీలం కారుణ్య పిచ్చి కుక్క కాటుకు గురైంది. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. కారుణ్య తండ్రి నాగరాజు, తల్లి అంజలి లబోదిబోమంటూ ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో బంధువులతో పాటు ఆగ్రహం వ్యక్తం చేశారు. కారుణ్య ఖమ్మం సోమలింగారెడ్డి ఆసుపత్రి బజార్‌లో చికిత్స పొందుతుంది.

**రెచ్చిపోతున్న వీధి కుక్కలు..**

కల్లూరు మండలంలో వీధి కుక్కలు విపరీతంగా రెచ్చిపోతున్నాయి. వీధుల్లో చిన్న పిల్లలతో పాటు పెద్దలను కూడా వీధి కుక్కలు భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి. కుక్కలతో పాటు కోతుల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వీటిని కట్టడి చేసేందుకు అధికారులు ప్రణాళికలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## టేకులతండాలో మిల్లెట్స్‌పై అవగాహన

*కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం టేకులతండా అంగన్‌వాడి కేంద్రంలో మిల్లెట్స్ పై సూపర్‌వైజర్ వి.లలితమ్మ మంగళవారం అవగాహనకల్పించారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునని అన్నారు. రక్తహీనత, రక్తహీనత లక్షణాలు, ఏలాంటి ఆహారం తీసుకుంటే రక్తహీనతను అధిగమించగలం అనే విషయాలను వివరించి చైతన్యపరిచారు.హ్యాండ్ వాష్, ప్రతిజ్ఞ కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అచ్చమ్మ,ఉపాధ్యాయులు ఎస్.కిషన్,అంగన్‌వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు,తల్లులు,గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

# 400 ఎకరాలలో మొక్కజొన్న పంట నష్టం అంచనా

-పంట నష్టం వివరాల సేకరణలో అధికారులు

*నేలకొండపల్లి, మార్చి 28 (ప్రభాతవార్త):*

ఇటీవల కురిసిన వర్షాల వలన నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో మొక్కజొన్న పంటకు జరిగిన నష్టంను మంగళవారం మండల వ్యవసాయశాఖ అధికారి కందుల అరుణ, మండల రైతుబంధు సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్ ఆధ్వర్యంలో ఏఇవోలు రైతుబంధు సమితి ప్రతినిధులు క్షేత్రస్థాయి సర్వే చేసి పంట నష్టం వివరాలను సేకరించే కార్యక్రమం చేపట్టారు. ఈ నెల 17వ తేదీ నుంచి 19వ తేదీ



వరకు కురిసిన అధిక వర్షాల వలన నష్ట పోయిన మొక్కజొన్న పంట, రైతుల పొలాలను వారు సందర్శించారు. మండలంలో దాదాపు 400 ఎకరాలలో మొక్కజొన్న పంట నష్టం జరిగినట్లు అంచనా వేసినట్లు మండల ఏవో కందుల అరుణ తెలిపారు. మొక్కజొన్న పంట నష్టం వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు ఆమె చెప్పారు. ముజ్జుగూడెం, కట్టుకాచారం, అప్పలనర్సి హాపురం తదితర గ్రామాలలో అకాల వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంటల వివరాలను సేకరించినట్లు ఆమె చెప్పారు. పంట నష్టపోయిన రైతాంగానికి పరిహారం అదే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో ఏఇవోలు రామకృష్ణ, బి.శిరీష, అరవింద్, రైతుబంధు గ్రామ కన్వీనర్ సత్యనారాయణ, విఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

## ఉగాది మహానంది జాతీయ పురస్కారానికి ఐలయ్య ఎంపిక

*ఖమ్మం రూరల్, మార్చి 28 (ప్రభాతవార్త):*

తెలుగు వెలుగు సాహితీ వేదిక ఉగాది మహానంది జాతీయ పురస్కారానికి రూరల్ మండలం మంగళగూడెం హైస్కూల్ ఉపాధ్యాయుడు, కవి, రచయిత పంజాల ఐలయ్యను ఎంపిక చేసినట్లు ఆ వేదిక ఛైర్మన్ పోలోజు రాజ్‌కుమార్ తెలిపారు. విద్య, సాహితీ సేవా రంగంలో సేవలు అందించినందుకు గాను ఈ పురస్కారానికి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో ఏప్రిల్ 2న మహానంది జాతీయ పురస్కారాన్ని ప్రముఖుల చేతుల మీదుగా అందజేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును, దాశరథి సాహిత్య స్మారక పురస్కారం, సినారె పురస్కారం, వివేకానంద ఎక్స్‌లెన్స్ జాతీయ పురస్కారం తదితర పలు పురస్కారాలను అందుకున్నారు. ఈ సందర్భంగా మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైన ఐలయ్యకు జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, ఎంపీపీ బెల్లం ఉమ, సర్పంచ్ యండవల్లి రాధిక, విద్యా కమిటీ ఛైర్మన్ వేముల దేవేంద్రమ్మ, పలువురు సాహితీ వేత్తలు



అభినందనలు తెలిపారు.

## మైనర్ బాలుడిని ఎత్తుకెళ్లి పెళ్లి చేసుకున్న మేజర్ యువతి



### అబ్బాయి కుటుంబ సభ్యుల ఫిర్యాదును మార్చి మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

చంద్రుగొండ, మార్చి 28 - ప్రభాతవార్త:

మైనర్ అబ్బాయిని మేజర్ అమ్మాయి పెళ్లి చేసుకున్న ఘటన మండలంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ మండలం తుంగారం పంచాయతీ సుంకర బంజర గ్రామానికి చెందిన జీడీఎస్ సెంట్రల్ గవర్నమెంట్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం వెలగబెడుతున్న మేజర్ అమ్మాయి మైనర్ అబ్బాయిని ప్రేమలో పడేసి ప్రేమిస్తున్నాను అనే పదాన్ని పెట్టి అబ్బాయిని ఇంట్లో నుంచి పిలిపించి బందువుల సహాయంతో ఏకంగా పెళ్లి చేసుకున్నట్లు సమాచారం. ఆ నోటా ఈ నోటా వివరకు అబ్బాయి తల్లిదండ్రులకు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ నుంచి మీ అబ్బాయి.. అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని తెలపడంతో అబ్బాయి కుటుంబ సభ్యులు బిత్తరపోయారు. గత రెండు రోజుల కిందట బయటికి వెళ్లిన కొడుకు రెండు రోజులైనా ఇంటికి రాకపోవడంతో ఏమైందో అని ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులకు పిడుగులాంటి వార్త వినపడింది. మీ అబ్బాయి పెళ్లి చేసుకున్నాడు అని. పోలీసులు తెలిపిన సమాచారంతో అక్కడికి వెళ్లిన అబ్బాయి కుటుంబ సభ్యులకు మీ అబ్బాయే మా అమ్మాయిని ఎత్తుకెళ్లాడని అమ్మాయి కుటుంబ సభ్యులు వాదించారు. ఇరువురు పెద్దల సమక్షంలో అబ్బాయితో అమ్మాయితో విడివిడిగా అంగీకార పత్రాలు రాయించుకొని పెద్దల సమక్షంలో ఇరువురిని పంపించడంతో మరుసటి రోజు ఇరువురిని ఒకే దగ్గర ఉంచినట్లు తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆరా తీయగా అమ్మాయి ఉద్యోగం చేసే వద్ద ఇద్దరు ఉన్నట్లు గుర్తించిన అబ్బాయి తల్లిదండ్రులు చంద్రుగొండ పోలీసులను ఆశ్రయించారు. కొడుకు ఆచూకీ కోసం ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వారికి అక్కడ కూడా చేదు అనుభవమే ఎదురైంది. పిటీషన్ ఇవ్వడానికి వెళ్లిన అబ్బాయి కుటుంబ సభ్యులకు ఓ కానిస్టేబుల్ అంతా తానై కేసు కోసం అయితే పిటీషన్ మార్చి రాయాలంటూ వారు రాసుకొచ్చిన పిటీషన్ కాకుండా అమ్మాయి తరపు వారికి అనుకూలంగా ఫిర్యాదు రాయించుకొని మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఐఆర్ కాపీ చేతులు పెట్టి పంపించినట్లు తెలిపారు. పోలీసులు కూడా సరిగా స్పందించకపోవడంతో చైల్డ్‌హెల్ప్ లైన్‌ను అబ్బాయి తల్లిదండ్రులు ఆశ్రయించారు. మంగళవారం హెల్ప్‌లైన్ అధికారులు కళావతి, సీడీపీవో నిర్మల జ్యోతి, సూపర్‌వైజర్ వాణిలు గ్రామంలో మైనర్ అబ్బాయి కుటుంబ సభ్యులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. అబ్బాయి మైనర్ అని గుర్తించిన అధికారులు ప్రభాతవార్తకు సమాచారం ఇవ్వడంతో మంగళవారం విషయం వెలుగులోకి వచ్చింది. అధికారులు సైతం అబ్బాయి మైనర్ కాకపోవడంతో అమ్మాయి మేజర్ కాబట్టి వారి పెళ్లి చట్ట ప్రకారం చెల్లదన్నారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి చట్ట ప్రకారం అవకాశం ఉంటే ఎవరి తల్లిదండ్రుల వద్దకు వారిని పంపించడం జరుగుతుందని, లేకపోతే చైల్డ్ హెల్ప్‌లైన్ గృహాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు.

### - కానిస్టేబుల్ ఫిర్యాదును మార్చి రాయమన్నాడు : పావని, అబ్బాయి సోదరి



నా తమ్ముడిని ఇంట్లో ఉన్నవాడిని మాయమాటలు చెప్పి పిలిపించుకొని ఓ మేజర్ అమ్మాయి పెళ్లి చేసుకున్నారు. మా తమ్ముడికి మాకు అప్పజెప్పాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్తే ఓ కానిస్టేబుల్ పలానా తాలుకా కేసా అంటూ మాట్లాడి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన నా చేతుల్లో ఉన్న ఫిర్యాదును చదివిన కానిస్టేబుల్ ఇలా కాదు.. మేము చెప్పినట్లు రాయాలని అంటూ ఒత్తిడికి గురి చేశాడు. ఎంత సేపటికీ నా సమస్య ఇది, దీనికి పరిష్కారం కావాలని చెప్పినా పట్టించుకోకుండా బలవంతంగా నాతో ఫిర్యాదు మార్చి వారికి అనుకూలంగా రాయించుకున్నాడు. తీరా మిస్సింగ్ కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీ చేతిలో పెట్టారు. కొంత సమయం పడుతుంది అంటూ అంతకీ త్వరగా కావాలంటే మీరే వెహికిల్ సమకూర్చాలని, చేసేదేమీ లేక చైల్డ్‌హెల్ప్‌లైన్‌ను ఆశ్రయించాం. వారు స్పందించి వచ్చి వివరాలను సేకరించారు. ఇప్పటికైనా పోలీసులు పట్టించుకోకపోతే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్‌ని కలుస్తాం.

### - అబ్బాయి మైనర్ వాస్తవమే : చైల్డ్ లైన్ ఆఫీసర్ కళావతి

మంగళవారం చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ రావడంతో చంద్రుగొండ మండలం సుంకర బంజర గ్రామంలో నాతో పాటు సీడీపీవో నిర్మల జ్యోతి, సూపర్‌వైజర్ రాణి వెళ్లి మైనర్ అబ్బాయి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించాం. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అబ్బాయి మైనర్ అని తెలుస్తుంది. అమ్మాయి మాత్రం మేజర్ అని సమాచారం. అదే నిజమైతే వారు చేసుకున్న పెళ్లి చట్ట ప్రకారం కుదరదు. చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.






## రైతుల సంక్షేమం, అభివృద్దే ధ్యేయం



*నేలకొండపల్లి, మార్చి 28 (ప్రభాతవార్త):*

రైతుల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నట్లు పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడించారు. రైతుల సహకారంతో సంఘం బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం పైనంపల్లి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహజన సభ సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సంఘం ఆర్థిక లావాదేవీలను సభలో చదివి వినిపించారు. ఈ సభలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలో రైతుల సౌకర్యం కోసం డ్రోన్స్ స్పేయర్స్ కొనుగోలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్దతులను అవలంభించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి ఎంపిటిసి మెంబర్ ఉసిరికాయల లక్ష్మయ్య, గ్రామ ఉపసర్పంచ్ కుక్కల నర్సమ్మ, మండల రైతుబంధు సభ్యుడు పద్మారావు, గ్రామ రైతుబంధు కన్వీనర్ వీరారెడ్డి, సంఘం ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీను, సంఘం పాలకవర్గ సభ్యుడు, మాజీ సిఇవో వెంకటేశ్వర్లు, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాదు, పైనంపల్లి పిఏసిఎస్ సిఇవో జగదీష్ , పాల్గొన్నారు.

## కందాళ ఆర్థిక సాయంతో ఈద్గా, ఖబరస్తాన్ పనులు



*నేలకొండపల్లి, మార్చి 28 (ప్రభాతవార్త):*

చెరువుమాధారం గ్రామంలోని ముస్లీంల ఈద్గా, ఖబరస్తాన్ మరమ్మత్తు పనులను జరిపించేందుకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆర్థిక సహాయం అందచేసినట్లు ఆగ్రామ ముస్లీమ్ సోదరులు తెలిపారు. ఈద్గాలో ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. అలాగే, ఖబరస్తాన్ (స్మశాన వాటిక)లో ఏపుగా పెరిగిన చెట్లను తొలగించి, భూమి చదును చేసే పనులను మంగళవారం జేసిబితో ప్రారంభించినట్లు వారు చెప్పారు. తాము కోరిన వెంటనే తమకు తగిన విధంగా ఆర్థిక సహాయం చేసి ఈద్గా, ఖబరస్తాన్ మరమ్మత్తు పనులు చేయించిన పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు కళ్యాణలక్ష్మి వరం:ఎమ్మెల్యే

*మహబూబాబాద్, మార్చి28, ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పేదలకు ఒక వరంలాంటిదని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన చెక్కులపంపిణీ కార్యక్రమంలో పాల్గొని తహశీల్దారు నాగభవానితో కలసి 218మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయనమాట్లాడుతూ.. ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని, సిఎం కేసీఆర్ సహాయంతో ఎంతోమంది పేద కుటుంబాలకు పెళ్లిల భారం తగ్గిందని అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అని కొనియాడారు. ఎన్నికల్లో హామిలు ఇచ్చి చేయని ప్రభుత్వాలు ఉండేవి కాని ఇప్పుటి ప్రభుత్వం ఇచ్చిన హామిలు నెరవేరుస్తూ ఇవ్వని హామిలు కూడా నెరవేరుస్తున్న ఘనత సిఎంకు దక్కుతుందన్నారు.

# ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడమే లక్ష్యం

**- కళాశాల భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు**

*ఖమ్మం, మార్చి 28 (ప్రభాతవార్త):*

ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రస్తుత సంవత్సరంలో చేపట్టిన 9 నూతన వైద్య కళాశాల పనులపై జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న 9 వైద్య కళాశాల పనుల పురోగతిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు, సంబంధించిన ఇంజనీరింగ్ ఏజెన్సీలతో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరికీ మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసే దిశగా సీఎం కేసీఆర్ లక్ష్యం నిర్దేశించారని, దాని సాధనలో భాగంగా గత సంవత్సరం ఒకే సమయంలో రికార్డు స్థాయిలో 8 నూతన వైద్య కళాశాలలో రాష్ట్రంలో ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రస్తుత సంవత్సరం 9 వైద్య కళాశాలలు ప్రారంభించే లక్ష్యంతో వేగంగా పనులు సాగుతున్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పరిధిలో 5 వైద్య కళాశాలలు 1180 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయని, 2014 తరువాత సీఎం కేసీఆర్ మార్గదర్శకంలో 12 నూతన వైద్య కళాశాలలు ప్రారంభించి అదనంగా 1365 ఎంబీబీఎస్ సీట్లు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఖమ్మం, కరీంనగర్, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలో నూతన వైద్య కళాశాల పనులు జరుగుతున్నాయని, వీటిపై జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని అన్నారు. వైద్య కళాశాలల్లో అవసరమైన సామాగ్రి





అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, టీచింగ్ స్టాఫ్ అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, మిగిలిన స్టాఫ్ నియామక ప్రక్రియ నెలన్నర కాలంలో పూర్తి చేస్తామని అన్నారు. జూలై నుంచి మొదటి విడత అడ్మిషన్స్ ప్రారంభం అయ్యే నేపథ్యంలో వైద్య కళాశాలలను సన్నద్ధం చేసి ఎన్ఎంసీ నుండి అనుమతి సాధించాలని మంత్రి పేర్కొన్నారు. వైద్య కళాశాల ఏర్పాటుకు అవసరమైన బెడ్ల సంఖ్యను జిల్లా ఆసుపత్రి అనుబంధంగా నిర్మించాలని, ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆకస్మిక గుండెపోటు నివారణకు చేపట్టిన సీపీఆర్ శిక్షణ వివిధ వర్గాల ప్రజలకు పకడ్బందీగా అందించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం అనుమతులు పొంది, ఈవీఎం గోడౌన్‌ను వేరే చోటికి మార్చి గోడౌన్‌లను వైద్య కళాశాల అవసరాలకు మారుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎమర్జెన్సీ ఐసీయూ వార్డు, ఎంఆర్ఐలు మంజూరు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ.. రోడ్లు, భవనాల శాఖ కార్యాలయాన్ని ఖాళీ చేయించి స్వాధీనం చేసుకున్నట్లు, ఆ కార్యాలయంలో గర్ల్స్ హాస్టల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు, డిఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

**- మహిళ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

*ఖమ్మం, మార్చి 28 (ప్రభాతవార్త):*

మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులు చేయడమే ఆరోగ్య మహిళ కేంద్రాల లక్ష్యమని అన్నారు.



మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు ఆరోగ్య మహిళ కేంద్రాలు దోహదపడతాయని ఆయన తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించిందని, ఇందులో భాగంగా జిల్లాలో 6 ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని కలెక్టర్ అన్నారు. ఈ కేంద్రాలను ఖమ్మం రూరల్ మండలం, ఎం.వి. పాలెం, వైరా, బోనకల్, కామేపల్లి, కల్లూరు మండలం చెన్నూరులలో ఏర్పాటు చేస్తామన్నారు. క్లినిక్కు వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్‌లో పకడ్బందీగా నమోదు చేయాలని, అవసరమైన వైద్య చికిత్సల కోసం రిఫరల్ చేసిన కేసులను ఆశాకార్యకర్తల ద్వారా ఫాలప్ చేయాలని సూచించారు. మహిళలు ఆరోగ్య మహిళా కేంద్రంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి. మాలతి, వైద్యాధికారిణి డాక్టర్ సంధ్యారాణి, రఘునాథపాలెం ఎంపీడీవో రామకృష్ణ, తహశీల్దార్ నర్సింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలకు మహర్దశ

**-రహదారుల నిర్మాణాలకు రూ.51.715 కోట్ల నిధులు మంజూరు**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 28:*



పినపాక నియోజకవర్గంలో మారుమూల గ్రామాలకు మహర్దశ పట్టనుంది. ప్రతి గ్రామానికి కొత్తగా రహదారి నిర్మించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పినపాక నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల రహదారి నిర్మాణాలకు రూ. 51.75 కోట్ల మంజూరు చేసినట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన మంగళవారం "ప్రభాతవార్త"తో ప్రత్యేకంగా మాట్లాడారు. మారుమూల గ్రామాల రహదారులకు జీవో నెం.68 ద్వారా రూ.51.75 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఈ నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రహదారుల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. అన్ని మండలాల్లోని మారుమూల గ్రామాల్లో మంజూరైన ఈ నిధులతో 34 రహదారులను నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మరో రూ.100 కోట్లతో 487 వర్కులు కూడా చేపట్టనున్నట్లు ఇందుకు అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ కూడా వచ్చినట్లు తెలిపారు.

# పర్ణశాలలో యాత్రికులకు అసౌకర్యం కలిగించవద్దు

**-త్వరితగతిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**-స్నానఘట్టాల వద్ద గట్టి జాగ్రత్తలు తీసుకోవాలి**

**-24 గంటలు త్రాగునీటి సరఫరా అందించాలి**

**-పర్ణశాల పర్యటనలో జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాలు**

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*

శ్రీరామనవమి సందర్భంగా పర్ణశాలకు వచ్చే యాత్రికులకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ పర్ణశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం భక్తులు పుణ్యస్నానం ఆచరించే స్నానఘట్టాల వద్దకు



వెళ్ళారు. భక్తులు స్నానం ఆచరించే సమయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా గోదావరి వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, భక్తులు గోదావరిలో లోతుగా వెళ్ళకుండా తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి లౌడ్ స్పీకర్ల ద్వారా జాగ్రత్తలు పాటించేవిధంగా ప్రచారాన్ని నిర్వహించాలని ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్‌ను ఆదేశించారు. అలాగే పర్ణశాలకు వచ్చే యాత్రికులకు 24 గంటలు త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. శానిటేషన్ పనులు, క్లోరినేషన్ పనులు ఎప్పటికప్పుడు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ నెల 31వ తేదీన శ్రీరామపట్టాభిషేకం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై పర్ణశాల పర్యటన ఉంటుందని, తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, దేవాలయం చుట్టు పక్కల ఉన్న దుకాణా సముదాయాలను తొలగించాలని దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అసంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, పలు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. అనంతరం నవమి రోజున కళ్యాణం నిర్వహించే కళ్యాణ మండప ప్రదేశాన్ని పరిశీలించి భక్తులు అందరూ కళ్యాణాన్ని తిలకించే విధంగా చలువ పందిళ్ళు వేయాలని, నవమి సందర్భంగా మిగిలిన పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పర్ణశాలలో జరుగుతున్న పనుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీవో రమాకాంత్, ఇరిగేషన్ డిఈ నాగేశ్వరరావు, ఏఈ రాజుసుహాస్, ఎంపీవో ముత్యాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి జీ.ప్రసాదరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మండలంలో పొంగులేటి పర్యటన

*చుంచుపల్లి, మార్చి 28 - (ప్రభాతవార్త):*

ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చుంచుపల్లి మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పెనగడప, రాంపురం, అంబేద్కర్‌నగర్, వనమా నగర్, మలుగు గూడెం, చంద్రుకుంట గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థిక సాయం చేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గోరె బాబు, దుర్గా, నరసింహారావు, సీతయ్య, నాసీర్, కృష్ణ, రాజు, హుస్సేన్, విజయ భాస్కర్‌రావు, నాగమణి, రాము, ఆదినారాయణ, రఘు, సతీష్‌లు పాల్గొన్నారు.

